# మనం

f /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
గురువారం
23-11-2023
వెల. రూ.5
● సంపుటి : 7 ● సంచిక : 295
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


కార్తీక మాసం, గురువారం, తిథి. ఏకాదశి సా.09.02 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, సా:05.16 వరకు, వర్జ్యం: ఉ.04.38-06.09 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.11-10.55 వరకు, రాహుకాలం: మ.01.25-02.49 వరకు



## AI సమాజానికి రక్షణగా ఉండాలి

### జీ20 సమ్మిట్‌లో ప్రధాని మోడీ..

**న్యూఢిల్లీ, నవంబర్ 22 :** ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్(ఏఐ) వేగవంతమైన వృద్ధితో భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటిని సరిగా పరిశీలించాలని ప్రధాని నరేంద్రమోడీ పిలునిచ్చారు. ఈ సమస్యను పరిష్కరించడానికి జీ-20 దేశాలు సంయుక్తంగా పనిచేయాలని కోరారు. బుధవారం వర్చువల్‌గా జరిగిన జీ20 సమ్మిట్‌లో ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. ప్రస్తుతం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను డెవలప్ చేయాలని సూచించారు. ఏఐ ప్రజలకు చేరువకావాలి.. ఇది సమాజానికి సురక్షితంగా ఉండాలని ప్రధాని అన్నారు. డీప్ఫేక్ అనేది పెద్ద ఆందోళన అని ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో ఏఐ డీప్ ఫేక్ వీడియోలు ఇండియాలో వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా నటి రష్మికా మందన్న డీప్ ఫేక్ వీడియో చర్చనీయాంశంగా మారింది. బ్రిటిష్ ఇన్‌ఫ్లూయెన్సర్ వీడియోను మార్ఫింగ్ చేసి రష్మికా వీడియోగా వైరల్ ..మిగతా 2లో



### అహంకార సీఎం కేసీఆర్‌ను

## గద్దె దించాలి..

- ఢిల్లీకి బీజేపీ, హైదరాబాద్‌కు బీఆర్ఎస్ ఒక్కటే..
- మోడీ, కేసీఆర్ పాలనలో పేదల జీవితాలు దుర్భరంగా మరాయి
- ఇందిరమ్మ మహా నేత.. ఆమెపై కేసీఆర్ చేస్తున్న విమర్శలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా
- ఆహార ధాన్యాల కొరత తీర్చింది ఇందిరమ్మ
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

2



### దళితులను మోసం చేసిన

## దగాకోర్ కేసీఆర్

- 75 ఏండ్ల నుండి అగ్రవర్ణాలదే ఆధిపత్యం
- అన్ని వర్గాలకు సమన్యాయం బీజేపీతోనే సాధ్యం
- మోదీ నేతృత్వంలో దళితులకు పెద్దపీట
- మహిళలకు చట్టసభల్లో స్థానం కల్పించిన వ్యక్తి ప్రధాని మోదీ
- అంబేద్కర్ తర్వాత మహిళల కోసం ఆలోచించిన వ్యక్తి మోదీ
- సోదరుడు రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- బిసి ముఖ్యమంత్రి ఏర్పాటుకు కదం తొక్కాలి
- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిని దళితుడిని చేస్తానని చెప్పిన నాటి నుండి నేటి వరకు సీఎం కేసీఆర్ దళితులను, దళిత జాతిని మోసం చేస్తూనే వస్తున్నాడని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క దళితుడికి మంత్రి పదవి ఇవ్వకుండా దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున దుబ్బాక భారతీయ జనతా పార్టీ ..మిగతా 2లో



## ప్రధాని మోడీ చెడు శకునం

### అందుకే భారత్ మ్యాచ్ ఓడిపోయింది

### ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు.. ఈసీకి బీజేపీ ఫిర్యాదు..

**న్యూఢిల్లీ, నవంబర్ 22 :** ప్రధాని నరేంద్రమోడీని చెడు శకునంగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. నవంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆస్ట్రేలియా వర్సెస్ ఇండియా ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. అయితే రాహుల్ గాంధీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జలోర్లో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. ..మిగతా 2లో

### 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో..

# ప్రజలకు కష్టాలే

### కాంగ్రెస్ కనీసం ప్రజలకు తాగునీరు అందించలేదు..!

- కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు
- రైతు బంధు పథకం ద్వారా ప్రజల సొమ్ము దుబారా అవుతుందన్నది దుష్ప్రచారమే
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి
- పథకాలు కావాలంటే పైలెట్‌కే ఓటు వేయండి
- సంక్షేమాన్ని ఆగకుండా అమలు చేస్తాం
- వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్





**వికారాబాద్, నవంబర్ 22 (మనం ప్రతినిధి):**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందివ్వలేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. 58 ఏళ్ల పాలనలో తాగునీరు కాదు, సాగునీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియం మూన్ హై స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ..మిగతా 2లో



## ఖమ్మం వన్ టౌన్ నా గుండెకాయ

- దుర్భరమైన ప్రాంతాన్ని అద్భుతంగా చేసుకున్నాం
- అభివృద్ధి చేసిన నన్ను గెలిపించాలి
- రోడ్‌షోలో పువ్వాడ అజయ్ కుమార్

2



## ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నావా?

### యూజ్ లెస్ ఫెలో.. నిరుద్యోగులను బూతులు తిడతావా?

### ముడతల చొక్కా, అరిగిన రబ్బర్ చెప్పుల గతాన్ని గుర్తు చేసుకో..

### కేటీఆర్‌పై బండి ఫైర్

**చొప్పదండి, నవంబర్ 22 (మనం న్యూస్) :** 'యూజ్ లెస్ ఫెలో.. ఉద్యోగాలు ఎందుకివ్వడం లేదని నిరుద్యోగులు నిరసన తెలిపితే సముదాయించాల్సింది పోయి.. తిడతావా? దవడ పళ్లు రాలగొడితే సరి.. కండకావరమెక్కి మాట్లాడుతున్నవ్.. ఒక్కసారి మడతల చొక్కా.. అరిగిన రబ్బర్ చెప్పులేసుకున్న నీ గతాన్ని గుర్తు చేసుకో' అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కెటిఆర్‌పై ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం ..మిగతా 2లో

## మోసం చేయడం కేసీఆర్ నైజం



- ఓడించాలె.. పొలిమేర దాటే వరకు తరమాలె
- తింటే బకాసురుడు.. పంటే కుంభకర్ణుడు
- కొడంగల్ వెళ్తే కర్రుకాల్చి వాత పెట్టారు
- ఆరు గ్యారంటీలు ముమ్మాటికీ అమలు
- పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**సిద్దిపేట/గజ్వేల్, నవంబర్ 22 (మనం ప్రతినిధి):** మోసం చేయడం కేసీఆర్ నైజం, నమ్మిన వారిని నట్టేట ముంచడం వెన్నతో పెట్టిన విద్య. గెలిపించిన ప్రజలకు ఏమీ చేయడు. కర్రుకాల్చి వాత పెడుతారని తెలియగానే జారుకుంటడు. ఇప్పటికైనా సోయికి రావాలె.. గజ్వేల్‌లో ఓడగొట్టాలే.. ఫామ్ హౌజ్ నుంచి తరమాలి అని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిలకు మద్ధతుగా నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ ..మిగతా 2లో



### కాంగ్రెస్ సునామి

## సృష్టిస్తుంది

- హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా : ఎంపీ ఉత్తమ్
- కాంగ్రెస్‌లో ఆగని చేరికలు

**హుజూర్‌నగర్, నవంబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి బీఆర్ఎస్ ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, ..మిగతా 2లో

### కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు

## సంపన్న వర్గాల పార్టీలు



- బహుజనుల రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ
- అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలతో ముందుకెళుతున్నాం
- జానయ్యపై దాడి అగ్రకులాల అహంకారానికి అద్దం పడుతుంది
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో తెలంగాణలో అధికారం చేపడతాం
- బిఎస్పీ ఎన్నికల ప్రచార సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి

వివరాలు... 7లో

## మంచిమాట

నిన్ను వద్దు అనుకోన్నోళ్ల
జ్ఞాపకాలను పునాదులతో
సహా కూల్చేసెయ్, కొత్త
ఆశయాలతో ఓ గొప్ప
సామ్రాజ్యమే నిర్మించుకో
ఆలస్యం అయినా పర్లేదు.

శుభోదయం

## బీజేపీ అంటేనే జూటా పార్టీ



- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవు
- సద్ది తిన్న రేవు తలవాలె
- కేంద్ర నిధులు తీసుకొస్తానన్న రఘునందన్‌రావు విఫలం
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- మంత్రి హరీష్‌రావు

7



### ఇందిరమ్మ రాజ్యం అంటే

## ఆకలి చావుల రాజ్యం

- తెలంగాణలో కరెంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు
- దేశాన్ని రాష్ట్రాన్ని 55 సంవత్సరాలు వాళ్ల చేతులో పెట్టాం ఎం అభివృద్ధి జరిగింది
- డిసెంబర్ 30న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చందర్‌రావుని అందర్నీ బస్సు ఎక్కి పంపిద్దాం : కేటీఆర్

7

# ఏఐ సమాజానికి రక్షణగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీనిపై బాలీవుడ్ సెలబ్రెటీలతో పాటు రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. డీప్ ఫేక్ వివాదం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ ఆందోళనను వెలిబుచ్చారు. ఇటీవల ప్రధాని గర్బా ఆడుతున్నట్లు డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయింది. దీనిపై ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ డీప్‌ఫేక్ అనేది ప్రస్తుతం భారత వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పుల్లో ఒకటిని, ఇది సమాజంలో గందరగోళానికి కారణమవుతోందని శుక్రవారం అన్నారు. ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. డీప్‌ఫేక్‌ల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేసే విషయంలో పౌరులు, మీడియా సిబ్బంది ఇద్దరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయితే వెంటనే ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్జీపీటి బృందాన్ని కోరినట్లు ప్రధాని వెల్లడించారు.

# ప్రధాని మోడీ చెడు శకునం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ.. చెడుశకునం కారణంగానే భారత్ మ్యాచ్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎన్నికల కమిషన్(ఈసీ)కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో 'పనౌటీ' అని పిలిచారు. 'మన ఆటగాళ్లు దాదాపుగా ప్రపంచకప్ గెలుచుకున్నారు.. కానీ చెడు శకునం వారిని ఓడిపోయేలా చేసింది' అంటూ విమర్శించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. ఆ వ్యాఖ్యలు సిగ్గుచేటని, అవమానకరమని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. రాహుల్ గాంధీ నిరాశకు, మానసిక అస్థిరతకు నిదర్శనమని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. తన జీవితంలో ఒక్కరోజు కూడా పనిచేయని 55 ఏళ్ల వ్యక్తి, అతని కుటుంబం దశాబ్దాలుగా భారత్ దేశాన్ని పరాన్న జీవులుగా మారి, అవినీతితో దోపిడి చేసిందని, వారి ప్రభుత్వం దేశాన్ని ఆర్థికంగా నాశనం చేసింది. కాంగ్రెస్ మోసగాళ్లకు, భారత శత్రువులకు, టెర్రరిస్టులకు మోడీ పీడకలగా మారడమే కారణం అని రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. 'అతను తన అసలు రంగు చూపించాడు, అతని తల్లి సోనియాగాంధీ అప్పటి ముఖ్యమంత్రి మోదీని 'మౌత్ కా సౌదాగార్' అని పిలిచిన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎలా మునిగిపోయిందో గుర్తుంచుకోవాలి' అని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్ రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు.

# అహంకార సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలి..

నల్గొండ, నవంబర్ 22 (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల సమయంలో దగ్గర పడుతుండటంతో పార్టీలన్ని ప్రచారంలో దూకుడు పెంచాయి. అలాగే మద్దతుగా ఆయా పార్టీల జాతీయ నేతలు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన బుధవారం నల్గొండలో ప్రచారం చేపట్టారు. నల్గొండ చేరుకున్న ఖర్గే.. మొదట ఫ్లోరైడ్‌తో పోరాడి చనిపోయిన అంశల స్వామికి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అహంకార సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని నల్గొండ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీకి బీజేపీ, హైదరాబాద్‌కు బీఆర్ఎస్ ఒక్కటే.. మోడీ, కేసీఆర్ పాలనలో పేదల జీవితాలు దుర్భరంగా మరాయని మండిపడ్డారు. ఇందిరమ్మ మహా నేత.. ఆమెపై కేసీఆర్ చేస్తున్న విమర్శలను నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. నాగార్జున సాగర్ లాంటి గొప్ప ప్రాజెక్ట్ ఇందిరా గాంధీ నిర్మించారని ఆయన గుర్తు చేశారు. నాగార్జున సాగర్ నిర్మాణం జరిగి ఉండకపోతే వరిసాగుకు తెలంగాణ ధాన్యాగారం అయ్యేదా? అని ప్రశ్నించారు. దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చింది ఇందిరమ్మ అని ఖర్గే పేర్కొన్నారు.

# అవసరమైతే డీప్‌ఫేక్‌పై కొత్త చట్టం

## కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నవంబర్ 22 : డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే దిశగా కేంద్రం చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియా సంస్థలతో కేంద్రం త్వరలో సమావేశం జరపనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధ(ఎఐ), డీప్‌ఫేక్ వంటి సాంకేతికతతో సృష్టించే నకిలీ సమాచారం నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించారు. 'సాధికారత, వృద్ధి, సృజనాత్మకతకు ఏఐ బలమైన సాధనమే అయినప్పటికీ, కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు. టెక్నాలజీ సాయంతో వీరు నకిలీ, విద్వేషపూరిత సమాచారాన్ని వ్యాప్తి చేసి, సమాజంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచారం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ఇప్పటికే మేం ఐటీ నిబంధనలు తీసుకొచ్చాం అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోడీ కూడా గతవారం స్పందిస్తూ, డీప్ ఫేక్ వీడియోలు ఆందోళనకరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం.. గురు, శుక్రవారాల్లో సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది.

# 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలే

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. 15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం వచ్చాక పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గుర్తించామని రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు.కారు గుర్తుకు ఓటేద్దాం సొంత పార్టీని గెలిపించుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలోరకంగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు రైతుబంధు పథకం అమలు ద్వారా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుంది దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ప్రశ్నించారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో చూడండి కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఆ రాష్ట్రంలో ఐదు గంటలు మాత్రమే వ్యవసాయానికి కరెంటు సరఫరా అవుతుందని అయితే ఇక్కడ తాము 24గంటలు నాణ్యమైన కరెంటు అందిస్తున్నామని సీఎం చెప్పారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమని ప్రజలు సరైన విధంగా ఆలోచించి సమర్థులని ఎన్నుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి పథకాన్ని రద్దుచేసికాంగ్రెస్ భూమాత పథకాన్ని తీసుకువస్తామని చెబుతోందని అయితే ఇది భూమాత నా భూ..మేతనా.. అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అంటేనే పైరవీల రాజ్యమని సీఎం కేసీఆర్ విమర్శించారు. సేవాలాల్ సమాజం పైలెట్ రోహిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపడం ఆనందంగా ఉంది అని అన్నారు. బంజారాహిల్స్‌లో బంజారా ఉంది కానీ బంజారా జాతి వాళ్లు లేరు, సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. వారి కోసమే బంజారాహిల్స్‌లో బంజారా భవన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 24 గంటల కరెంటు ఉండాలంటే రోహిత్ రెడ్డిని గెలిపించండి, రోహిత్ రెడ్డి గెలిస్తేనే ఎకరాకు రూ.16వేలు రైతుబంధు వస్తది అని అన్నారు. రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడిన వ్యక్తి అని అన్నారు. బిజెపి నాయకులు ప్రభుత్వంపై కుట్ర పన్నితే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దాన్ని భగ్నం చేశారని వివరించారు. దీపావళి పండుగను ఎలా ఘనంగా జరుపుకుంటున్నామో రంజాన్ అదేవిధంగా జరుపుకుంటున్నామన్నారు. మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదనీ, కాంగ్రెస్ మైనార్టీలను ఓటు బ్యాంకు గానే చూసిందనీ. విమర్శించారు.పది సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు నీటి సమస్యలు ఏ విధంగా ఉండేవో గుర్తు చేసుకోండి అని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితి ఇప్పుడు ఏమైంది.అక్కడ ఐదు గంటలు మాత్రమే కరెంటు వస్తుంది అని అన్నారు. అక్కడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ నిలబెట్టుకుంటుందా అని ప్రశ్నించారు. నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధిని పల్లె పల్లెకు తీసుకువెళ్లామని తెలిపారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా 24 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాండూర్‌కు అనేకసార్లు వచ్చాయన్నారు. ఇంతమంది ప్రజలను చూస్తుంటే తాండూరు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని అర్థమైందనీ సీఎం కేసీఆర్ అన్నారు. తాండూర్‌లో జరిగిన సభలో సీఎం కేసీఆర్ స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని పలు విధాలుగా ప్రశంసించారు. మంత్రి మహేందర్ రెడ్డి పెద్ద మనసుతో తాండూర్ స్థానాన్ని పైలెట్ రోహిత్ రెడ్డికి వదిలిపెట్టి భారీ మెజారిటీతో గెలిపిద్దామని తనతో చెప్పారని చెబుతూ ఆయన ఆశీస్సులు కూడా మనకు ఉన్నాయనీ మంత్రి మహేందర్ రెడ్డికి ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పైలట్ రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డ మనిషి అని బిజెపి వాళ్లు కుట్రలు చేస్తే వాటిని తిప్పి కొట్టిన వ్యక్తి రోహిత్ రెడ్డి అని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అందుకే రోహిత్ రెడ్డి వెనుకబడిన తాండూర్ ప్రాంతం అభివృద్ధికి ఏది అడిగితే అది కాదనకుండా నిధులు మంజూరు చేశానని సీఎం కేసీఆర్ వివరించారు. ఆయన వ్యక్తిగతంగా ఏది అడగలేదు. తాండూర్ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ కొత్తగా పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. రోహిత్ రెడ్డి సభలో కోరిన కోరికలు ఢిల్లీ వెళ్లి తీర్చుకోవచ్చేవి కావు ఇక్కడే హైదరాబాద్ లోనే తీర్చుకుందామని సీఎం కేసీఆర్ పరోక్షంగా కాంగ్రెస్ విమర్శించారు. పైలట్ రోహిత్ రెడ్డి యువకుడు, స్థానికుడు, కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అని మీరు న్యాయం చేయండి కారు గుర్తుకు



ఓటు వేసి సొంత పార్టీని గెలిపించాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కోరారు. మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు.. పైలట్ రోహిత్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైన రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో. తాండూరు భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని తాండూరులో బీఆర్ఎస్‌కు బంపర్ మెజార్టీ వస్తుందని తెలిపారు సీఎం కేసీఆర్‌కు సమస్యలపై విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో పీజీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, తాండూర్ ప్రాంతంలో కంది బోర్డును ఏర్పాటు చేయాలని, స్థానికంగా నాపరాళ్ల గనులకు కరెంటు విషయంలో రాయితీ ఇవ్వాలని, రాయల్టీని తగ్గించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరి కేశవరావు జాదవ్, స్పీకర్ మధుసూదన చారి, చేవెళ్లఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పర్యాద కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, శ్రీశైల్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్ పర్సన్ దీప, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, ఎంపిపీ బాలేశ్వర్ గుప్త (యాలాల), అనురాధ,(పెద్దేముల), జెడ్పీటీసీలు గౌడి మంజుల, సంధ్యారాణి, తాండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పర్సన్ వీణశ్రీనివాస్‌చారి, బీఆర్ఎస్‌పట్టణఅధ్యక్షులు అప్పూ(నయూం), ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోసం చేయడం కేసీఆర్ నైజం

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ వేదికగా రెండేళ్ల క్రితం జరిగిన దళిత గిరిజన దండోరాను విజయవంతం చేసి కేసీఆర్ పతనానికి పునాదులు వేస్తే నేడు శాశ్వతంగా పాతాళానికి తొక్కేందుకు ఉప్పెనలా తరలివచ్చిన మీ అందరికీ ధన్యవాదాలన్నారు. నిలకడ లేని చరిత్ర కేసీఆర్‌ది. గెలిపించిన ప్రజలను మోసం చేయడం ఆయనకు అలవాటు. సిద్దిపేటలో గెలిచి ఎంపిగా కరీంనగర్ వెళ్లాడు. అక్కడి నుంచి పాలమూరు వస్తే ఆ బిడ్డలు ఉద్యమానికి అండగా నిలిచి గెలిపిస్తే వారిని మోసం చేసి గజ్వేల్‌కు వచ్చాడు. ఇక్కడి ప్రజలు ఎంతో ఆశతో రెండుమార్లు గెలిపిస్తే నమ్మించి గొంతుకోశాడు. ప్రజల ఆశలు, ఆశయాలను మల్లన్న సాగర్‌లో ముంచాడన్నారు. మల్లన్న సాగర్ భూబాధితుల బతుకులు నేడు ధీనంగా మారాయి. నాడు వారికి అండగా నేనే దీక్షలు చేశా. గజ్వేల్‌లో ఎలాగో ఓటమి తప్పదని కామారెడ్డి పారిపోయాడు. కానీ అసలైన వేటగాడు కామారెడ్డిలో ఉన్నాడన్న విషయాన్ని మరిచాడన్నారు. కాంగ్రెస్‌కు అండగా కామ్రేడ్‌లు సిద్ధంగా ఉన్నారు. కేసీఆర్ గజ్వేల్‌కు వచ్చినప్పుడు ఎలా ఉన్నాడు, ఇప్పుడెలా మారాడో ఆలోచించండి...కాళేశ్వరం పేరుతో చేపట్టిన ప్రాజెక్టుల కాలువలన్నీ కేసీఆర్ ఫామ్‌హౌజ్ కోసమే అన్న చందంగా మారాయన్నారు. కావేరి భాస్కర్‌రావు భూములను కాపాడేందుకు అమాయక రైతులను నట్టేట ముంచి భూములు లాక్కున్నాడన్నారు. కష్టపడి ధాన్యం పండిస్తే తేమ పేరుతో, తాలు పేరుతో క్వింటాల్‌కు కోత పేరుతో గిట్టుబాటు ధర ఇవ్వక అరిగోస పెడుతున్నాడన్నారు. కేసీఆర్ పండించిన ధాన్యానికి కావేరీ భాస్కర్‌రావు క్వింటాల్‌కు రూ.4250 ఎలా చెల్లిస్తాడు, ఈ భూముల్లో ఏమైనా బంగారం పండుతోందా... అవసరమైతే రైతులు పండించిన ధాన్యం, కేసీఆర్ పండించిన ధాన్యాన్ని ల్యాబ్‌కు పంపుదామన్నారు. దోచుకున్న లక్ష కోట్లను బరాబర్ వసూలు చేసే బాధ్యత నాది, కేసీఆర్‌ను ముమ్మాటికీ ఓడించాలే, అంతటితో ఆగకుండా పొలిమేర దాటే వరకు తరమాలన్నారు. హైదరాబాద్ చుట్టూ అక్రమంగా దోచుకున్న పదివేల ఎకరాలకు వొంగోబెట్టి గుద్ది గుంజుకుందామన్నారు. గుక్కెడు బువ్వ చాలంటూ గజ్వేల్‌కు వచ్చిన కేసీఆర్ నేడు బకాసురుడయ్యాడన్నారు. ఎంత తిన్నా సరిపోదు.. భూములు, డబ్బులు తినడంలో బకాసురుడని, ప్రజలకేమీ చేయని, ఫామ్‌హౌజ్ నుండి బయటకు రాని కుంభకర్ణుడన్నారు. మరోసారి మోసపోయి కేసీఆర్‌ను గెలిపించారో ఇక చేతికి అందడు, తుపాకీ గుండుకు దొరకడన్నారు. ఇక రాబోయేది కాంగ్రెస్ సర్కారే, భూ బాధితులకు అండగా ఉంటాం, పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతానన్నారు. నేను గజ్వేల్‌కు వస్తున్నా అని తెలియగానే కేసీఆర్ కొడంగల్‌కు వెళ్లాడు. అక్కడి ప్రజలు మూతిమీద గుద్ది వెనక్కి పంపిన విషయాన్ని గమనించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా... ఆరు గ్యారంటీలు అమలు చేయడం వంద శాతం గ్యారంటీ అన్నారు.

# ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడుతున్నావా..?

(మొదటిపేజీ తరువాయి)

గంగాధరకు వచ్చిన బండి సంజయ్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి అభ్యర్థి బొడిగె శోభతో కలిసి సంజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్‌కు కండకావరం తలకెక్కిందని, మీఅయ్య ఉద్యోగాలిస్తానంటాడు.. నువ్వేమో చెత్త నా కొడుకుల్లారా..? సన్నాసుల్లారా..? అంటూ బూతులు తిడుతావా..? అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఏ పార్టీ అధికారంలో వచ్చినా మధ్యంతర ఎన్నికలు తప్పవని సంజయ్ జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ గెలిస్తే కెసిఆర్ తన కొడుకును సీఎం చేస్తారని, అప్పుడు కవిత, హరీష్‌రావు, సంతోష్‌రావు ఊరుకుంటారా? వాళ్లంతా తలో పది మంది ఎమ్మెల్యేలను తీసుకుని వెళ్లిపోతే ప్రభుత్వం ఉంటదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలే అని, ఒకరిని సీఎం చేస్తే మిగిలిన వాళ్లంతా ఎమ్మెల్యేలను వెంట బెట్టుకుని పార్టీని వీడతారని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీల్లో ఏది అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం అర్థాంతరంగా కూలిపోవడం ఖాయమని, మళ్లీ ఎన్నికలు రావడం తథ్యమన్నారు. కేసీఆర్ పాలనలో సీఎం సహా మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఫాంహౌజ్ లు కట్టుకున్నరు కేసీఆర్ కూడా 100 రూముల ప్రగతి భవన్ కట్టుకున్నారని, మరి నిలువ నీడలేని పేదలకు మాత్రం గూడు ఎందుకు కల్పించలేదని, వాళ్లు చేసిన పాపమేమిటని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం సంగతేమైంది? వడగండ్ల వానతో పంట నష్టపోతే ఇదే నియోజకవర్గానికి కెసిఆర్ వచ్చి ఇచ్చిన హామీ ఏమైందన్నారు. కరీంనగర్, చొప్పదండిలో రెండో స్థానం కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించి, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడే దిశగా చొప్పదండి నియోజకవర్గ ప్రజలు చేయూతనందిస్తూ, బిజెపి అభ్యర్థి బొడిగె శోభకు ఘన విజయాన్నందించాలని సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# దళితులను మోసం చేసిన దగాకోర్ కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా మందకృష్ణ మాదిగ దుబ్బాకలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని హామీ ఇచ్చిన అనంతరం ఎక్కడి నుండి బీజేపికి మద్ధతుగా ప్రచారం చేయాలని ఆలోచించి సామాజిక స్పృహ, సామాజిక సేవాభావం కలిగిన వ్యక్తి అయిన దుబ్బాక బీజేపి అభ్యర్థి, నా సోదరుడు రఘునందన్‌రావు నుండే ప్రచారం మొదలు పెట్టాలని మోదీ సభ అనంతరం మొట్టమొదటి ప్రచారం దుబ్బాక నుండే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎన్ని పార్టీలు బరిలో నిలిచినా గెలిచే పార్టీ భవితవ్యం కేవలం న్యూట్రల్ ప్రజలపైనే ఉందన్నారు. నాడు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు నేటి తెలంగాణ వరకు తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా ఏ ఒక్క దళిత వ్యక్తికూడా బాధ్యతలు చేపట్టలేదని, కానీ రాష్ట్రంలో ఒక్కశాతం కూడా లేని అగ్రవర్ణాల వారు మాత్రం ముఖ్యమంత్రులుగా చెలామణి అవుతూ దళితులను అణిచివేతకు గురి చేస్తూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అంబేద్కర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు చట్ట సభల్లో స్థానం కల్పించాలని కోరగా ఏ ఒక్కరు ఒప్పుకోకపోవడంతో తన పదవికి రాజీనామా చేసి మహిళలకు చట్ట సభల్లో సమాన అవకాశం కోసం పోరాడాడని, నాడు మొదలు నిన్నటి వరకు ఎంతో మంది ప్రధానులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు మారినప్పటికీ మహిళల పట్ల సరైన ఆలోచన చేయలేదని, కానీ మహిళలకు సైతం చట్ట సభల్లో సరైన స్థానం కల్పించాలని అంబేద్కర్ తర్వాత ఆలోచించిన మహోన్నత వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోదీయే అని కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి ఉన్నతమైన స్థానాల్లో అవకాశం ఇవ్వలేదని, కానీ బీజేపి హయాంలో మైనార్టీకి చెందిన అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారని, నేడు ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపి ప్రభుత్వంలో దళిత జాతికి చెందిన రామ్‌నాథ్ కోవింద్, గిరిజన జాతికి చెందిన ద్రౌపది ముర్ముకు అత్యున్నత స్థానాన్ని కల్పించి బీజేపి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని సమాజానికి చాటి చెప్పారన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని, మాల మాదిగ జాతితోపాటు సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన బడిన హక్కులు, ప్రభుత్వాల నుండి రావాల్సిన ఫలాలు అందరికీ సమానంగా అందాలన్నదే తన లక్ష్యమన్నారు. అందులో నుండి పుట్టుకొచ్చినవే నాడు వైఎస్ఆర్ హయాంలోని ఆరోగ్యశ్రీ, వృద్ధులకు పింఛన్ వంటి పథకాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు తానే స్వయంగా నిమ్మరసం తాగించి దీక్ష విరమింపజేసినప్పటికీ దళితులను కేసీఆర్ తీరని అన్యాయం, మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కనీసం మంత్రి వర్గంలో కూడా చోటివ్వకుండా అవమానానికి గురి చేశారని ఆరోపించారు. నేడు తెలంగాణ ప్రజలు పడుతున్న బాధలను చూసి గ్రహించిన ప్రధాని మోదీ మాదిగ రిజర్వేషన్ పోరాటానికి మద్ధతుగా స్వయంగా హైదరాబాద్‌కు హాజరై ఎస్సీ వర్గీకరణ చేసేందుకు హామీ ఇచ్చారన్నారు. మన బతుకులు మారాలన్నా, అగ్రవర్ణాల ఆధిపత్య పోరు తగ్గాలన్నా బీజేపికి ఓటేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం 50శాతం ఉన్న బిసిలు, 18శాతం పైగా ఉన్న ఎస్సీలు ఎందుకు ముఖ్యమంత్రులు కావడం లేదో మనమంతా ఒక్కసారి ఆలోచించుకోవాలని, ఈసారి బీజేపికి అవకాశం ఇచ్చి దుబ్బాకలో రఘునందన్‌రావును గెలిపించుకొని బీజేపి గెలుపును ఇక్కడి నుండే మొదలు పెట్టాలన్నారు. తదనంతరమే బీజేపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి బిసిని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని, తర్వాత దళితులకు తగిన స్థానం దక్కుతుందన్నారు. కావున ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీలందరూ ఈసారి తమ ఓటు హక్కును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సునామి సృష్టిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు, ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పానుగంటి వెంకన్న, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు పిట్టల రవి వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని తన హయాంలో జరిగిన అభివద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో జరిగింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ముఖ్యనాయకులు యరగాని నాగన్న, అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఎండీ. నిజాముద్దిన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, రెక్కల ఆదినారాయణరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీనాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడియోహాన్, కుక్కడపు మహేష్, ఎస్కే.సైదాలు పాల్గొన్నారు.

# ఖమ్మం వన్ టౌన్ నా గుండెకాయ

ఖమ్మం, నవంబర్ 22 (మనం బ్యూరో): ఖమ్మం నగరంలోని 23, 41వ డివిజన్ నందు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచార వాహనం మీదగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం మహర్దశ పడుతుందని, ఇంత అభివృద్ధి చెందుతుందని ఊహించారా.. గతంలో నగరంలో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్ అయ్యేవి.. దుర్భరమైన ప్రాంతాన్ని నేడు మనం అద్భుతంగా చేసుకున్నామన్నారు. మన ముస్తఫా నగర్ జంక్షన్ని.. మూడు కూడళ్ల కలిసే చోట అబ్దుల్ కలాం విగ్రహన్ని ఏర్పాటు చేసుకున్నాం.. ముస్తఫా నగర్ ప్రధాన కూడలిలో గుర్రాలు, ఏనుగుల స్టాచూలు.. లైటింగ్లతో ఈ ప్రాంతాన్ని సుందరంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకున్నం. అంతర్గత రోడ్లు వేసుకున్నం డ్రైనేజీలు నిర్మించుకున్నాం. సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు.. ధంసలాపురం ప్లైఓర్ బ్రిడ్జి, సెంట్రల్ లైటింగ్ వెలుతురుతో ధగ ధగ మెరిసే పోయేలా రోడ్లు వేసుకున్నామన్నారు. మన ఆడబిడ్డలు బిందె పట్టుకుని మంచినీళ్ల కోసం బయటికి పోకుండా ట్యాపులు ఏర్పాటు చేసినం.. గతంలో 25వేల నల్ల కలెక్షన్లు ఉండే.. ప్రస్తుతం 75వేల నల్ల కలెక్షన్లకు పెట్టించినం.. జనరేటర్లు, ఇన్వేటర్లు కన్వేటర్లు అన్ని మాయమైపోయినయ్.. 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్నం.. ముస్తఫా నగర్ అభివృద్ధి గాని, బ్రిడ్జి గాని అన్ని రంగాల్లో ఖమ్మం అభివృద్ధి చేసి మెరిసేలా చేశానన్నారు. ఖమ్మం అంటే నా మార్క్ ఉంది. ముస్తఫా నగర్ ప్రాంత మైనార్టీ సోదరులందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వన్ టౌన్ ప్రాంతం.. నా గుండె కాయ లాంటిది.సీఎం కేసీఆర్ హయాంలో రూ.3000 కోట్లు నిధులు తీసుకొచ్చిన... కేటీఆర్ ముఖ్యమంత్రి అయితే రూ.30వేల కోట్ల నిధులతో ఖమ్మంను తీసుకొచ్చి బెస్ట్ సిటీగా చేస్తానన్నారు. మీ అజయన్నను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావును గతంలో కేసిఆర్ పిలిచి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెడితే.. నేడు ఆయననూ మోసం చేసిండు.. మోసం చేసే వారిని ప్రజలు నమ్మరు.. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ పూర్తి

- నవంబర్ 27వరకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ
- ఇంటి వద్ద నుండి ఓటు స్వీకరించే ప్రక్రియను రెండు రోజులలో పూర్తి
- భారత ఎన్నికల కమీషన్ వీడియో కాన్ఫరెన్స్
- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి,నవంబర్ 22(మనంప్రతినిధి):అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం డిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ సతీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 7లక్షల 11వేల ఓటర్లలో ఇప్పటి వరకు 5లక్షల 73 వేల ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 98వేల 348 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటి వరకు 72వేల 753 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు. 14వేల 962 ఓటరు గుర్తింపు కార్డులు నేడు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలిన ఓటరు గుర్తింపు కార్డులు త్వరలో రానున్నాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అదనపు బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేసి నవంబర్ 27వరకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 3అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 2బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ నవంబర్ 24లోపు పూర్తి చేస్తామని అన్నారు. పెద్దపల్లిలో ఇంటి నుండి ఓటరు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, నేటి నుండి రామగుండం, మంథనిలో సైతం ఇంటి వద్ద నుండి ఓట్ల సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని రెండు రోజులలో ఈప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ద మవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియామాలు ఉల్లంఘనలపై ఇప్పటివరకు జిల్లా 21ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు

## పాలనలో మార్పు కోరుకుంటున్న ప్రజలు

- ప్రచారంలో బిజెపి జోరు... వికసిస్తున్న కమలం...
- బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్

తిమ్మాపూర్, నవంబర్ 22 (మనం న్యూస్) :మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరెపల్లీ మోహన్ కు ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. బుధవారం మానకొండూరు, ఇల్లంతాకుంటమండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న బిజెపికి ప్రజల నుంచిలభిస్తున్న విశేష స్పందనతో వికసిస్తున్న కమలం పువ్వు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లా డుతూదేశంతో పాటు రాష్ట్రంలో కూడా సమర్థవంత పాలన కొనసాగాలంటే కేంద్ర సంక్షేమ పథకాలే ధ్యేయంగా, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయ కత్వంలోని డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపితోనే సాధ్యమని పేర్కొన్నారు. బిజెపి పార్టీకి తెలంగాణ ప్రజల నుంచి విశేషస్పందన, సబ్బండ వరాల మద్దతు బిజెపి పార్టీకి లభిస్తుందని పేర్కొన్నారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిం చిన విధంగా బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ, ఓసి, ఈబీసీ రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్ లతో పాటు బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులం దరికీ ఉచిత వైద్యం,విద్య, వ్యవసాయదారులకు వరి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.3100 చెల్లి స్తుందని, ఆయుష్మాన్ భారత్ కింద తెల్లరేషన్ కార్డు ఉన్న అరులందరికీ 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం, ప్రతి వ్యక్తికి ఉచిత బీమా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.20,000 చెల్లింపు, వ్యవసాయ పంటల బీమా, వివాహమైన ప్రతి మహిళకు ఏడాదికి రూ.12,000, యూపీఎస్సీ మాదిరిగా టిఎస్పిఎస్ జాబ్ క్యాలెండర్, 6 నెలల లోపు ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలందరికీ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, కావున ఒక్కసారి బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చి, పువ్వు గుర్తుకు ఓటు వేసి, బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ను అధిక మెజార్టీతో గెలిపించాలనిపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయ కులతో పాటు పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, పెద్దలు వేల సంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే



వీణవంక-నవంబర్22(మనంన్యూస్): రాబోయే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మండలంలోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జున్నూతుల మధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం రెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధుకర్‌రెడ్డి మాటాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రధానంగా నిరుద్యోగసమస్యను తీర్చేందు కు నోటిఫికేషన్లు జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని అన్నారు. అన్నీ వర్గాల ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో వివేక్



మంచిర్యాల,నవంబర్ 22(మనం న్యూస్) :కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలతో చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్‌అభ్యర్థి వివేక్ వెంకటస్వామి చెన్నూర్ లోప్రచారంలో దూసుకుపోతు ప్రచారం చేస్తున్నారు. పట్టణం ,పల్లె అని చూడకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బుధవారం చెన్నూరు పట్టణంలోని జెండావాడలో ప్రచారం సందర్భంగా సీనియర్ బారాసా నాయకులు పెద్దింటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చెన్న నారాయణ, మాజీ జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రచారం లో భాగంగా ఇతర పార్టీ సీనియర్ నాయకులూ కోటపల్లి మల్లంపేట గ్రామం లో, శెటిపల్లి గ్రామపంచాయతీలో , భీమారం మండల కేంద్రంలో కొతగూ డెం కాలనీలో గడప గడప కు ప్రచారాన్ని నిర్వహించారు. కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నూర్ నియోజకవర్గం గడ్డం వివేక్ వెంకటస్వా మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున చేరారు. భీమారం లోని కొత్తగూడెం కాలనీలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను గడక గడపకు తిరిగి ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లులే తప్ప ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా మాకు మంజూరు చెయ్యలేదని ప్రజలు వారికి ఆవేదన తో తెలిపారు.ముఖ్య నాయకులు టీఆర్ఎస్ పార్టీ నుండి పోడేటి రవన్న ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామ సర్పంచ్,ఇతరులు చేరారు

## అభివృద్ధిని చూసి ఓటేయండి



చిగురుమామిడి, నవంబర్ 22 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రాలలో లేవని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ రామోజు రజిత కృష్ణమాచారి ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో గ్రామ మహిళా అధ్యక్షురాలు కక్కెర్ల లక్ష్మి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పాలి

- సిరిసిల్ల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి దొనికేని కృష్ణ



రాజన్న సిరిసిల్ల, నవంబర్, 22 (మనం న్యూస్): గల్ఫ్ కార్మికుల సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పాలని సిరిసిల్లనియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, జీడబ్ల్యూఏసీ కన్వీనర్ దొనికేని కృష్ణ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి వాసవి గార్డెన్స్ వరకు గల్ఫ్ కార్మికుల కుటుంబాల అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డా.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దొనికెని కృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గల్ఫ్ కార్మికులకు కన్నీళ్ళే మిగిలాయని అవేదన వ్యక్తం చేశారు.గల్ఫ్ దేశాల నుండి ఇప్పటి వరకు తమ సంస్థ ద్వారా దాదాపు 500 మంది డెడ్ బాడీలను పంపించి వారి కుటుంబాలకు 1 లక్ష రూపాయల నుండి 3 లక్షల 20వేల రూ పాయల వరకు ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు.బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు 50లక్షల పైగా ఆర్థిక సహాయం అందించామన్నారు.కరోనా భయానక సమయంలో వేలాది మందిని గల్ఫ్ దేశాల నుండిస్వగ్రామాలకు చేర్చమని,గల్ఫ్ దేశాల్లో లక్ష సంతకాలు సేకరించి కేటీఆర్ కు అందజేశమని పేర్కొన్నారు.అన్ని గల్ఫ్‌ప్రభావిత జిల్లాల గుండా నిర్మల్ నుండి హైదరబాద్ వరకు పాదయాత్ర చేసి గల్ఫ్ బాధితుల కన్నీటిని ప్రభుత్వాలకు తెలిసేలా చేసినా కేసీఆర్ కు గల్ఫ్ కార్మికుల బాధలు తెలియలేదన్నారు .పాలకులు గల్ఫ్ కార్మికులను చిన్నచూపు చూస్తూ తిడుతుంటే ఆ బాధను తట్టుకోలేక పోయామని,అందుకే తమ గళాన్ని ఈ ఎన్నికల్లో చూపిద్దామని సిరిసిల్ల నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.గల్ఫ్ కార్మికుల సమస్యలను పాలకులకు పార్టీలకు,ప్రపంచానికి తెలిసేలా తమ పోరాటం ఉండాలన్నారు. మంత్రి కేటీఆర్ మీద టీవి రిమోట్ గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచామని,ఇప్పటికీ నాలుగు మండలాలు,50 గ్రామాలు తిరిగి గల్ఫ్ కార్మికుల కుటుంబాలను కలసి ఐక్యత చూపిం చెలా ఓటు వేయాలని కోరినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ గల్ఫ్ కార్మికు లపై చిన్నచూపు నిర్లక్ష్యాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి చెప్పడంలోవిజయం సాధిస్తామని నమ్మకం ఉందన్నారు.సిరిసిల్ల టౌన్ లో తప్ప వీర్నపల్లి మండలంతో సహా అన్నీ మండలాలలో రోడ్లు బాగలేవని, యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చెసుకునే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. వారి కుటుంబం రైతు బంధు లాంటి పథకాలతో దోచుకోవడం దాచుకోవడానికి సరిపోయిందని తెలిపారు. జిల్లేల,చిప్పపల్లీ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్ట్ కింద గ్రామాల్లో ఉన్న వారినుండి గల్ఫ్ వెళ్ళాట్లేదని గప్పాలు కోరుతున్న కేటీఆర్ కు దమ్ముంటే అవే గ్రామాలకు కలిసి వెళ్ళి అక్కడ ఎంతమంది గల్ఫ్ బాట పడుతున్నారో చూపిస్తామని సవాలు విసిరారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం పై నిర్లక్ష్యం వహించిన కేటీఆర్ కు తమ ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రిమోట్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఏసి సంస్థ ఉపాధ్యక్షులు వంశీ గౌడ్,తెలంగాణ గౌరవ సలహాదారులు దేవాన్న బీజిలి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యం గౌడ్ గొల్లపల్లి, కువైట్ శాఖ ప్రధాన సలహాదారుల జంగం చార్లీ, అర్మూర్ మండల అధ్యక్షులు వసంత్ రెడ్డి, అన్ని జిల్లాల కమిటీలతో పాటు పెద్ద ఎత్తున గల్ఫ్ కార్మికుల కుటుంబాలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తేనే బతుకులు బాగుపడుతాయి

- అన్నీ వర్గాల ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్




వీణవంక-నవంబర్22(మనంన్యూస్):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే యువత బతుకులు బాగుపడుతాయని,అన్నీ వర్గాల ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాజిపల్లి, రెడ్డిపల్లి, శ్రీరాములపేట, కోర్కల్, నర్సింహులపల్లి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్‌కు డప్పుచ ప్పుళ్ళ మధ్య మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ చూసి ప్రణవ్ నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోడ్‌షోలో ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి పార్టీ లు రెండు ఒక్కటేనని, ఎన్నికలు వస్తున్నాయంటే మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలంచెందాయన్నారు. గత ఎన్నికల్లో నరేంద్రమోడి నల్లధనం బయటకు తీసి పేదవాళ్ల ఖాతాలో జమ చేస్తా మని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక పూర్తిగా మరిచిపోయారని ఎద్దేవా చేశారు.ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ నిరుద్యోగుల జీవితా లతో చెలగాటమాడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రజలను మోసం చేయడానికే కాంగ్రెస్ మానిఫెస్టోను కాపీ కొట్టి ప్రచారం చేస్తున్నా రని,చైతన్యవంతులైన ప్రజలు అన్నీ గమనిస్తున్నారని గుర్తుపెట్టుకోవాలన్నారు. కర్ణాటకరాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్, వృద్దాప్య,వికలాంగులపించన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసామని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని, నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, నల్లకొండల్‌రెడ్డి, మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్‌రెడ్డి, ఎండి .సాహెబ్‌హుస్సేన్,ఎండి,నసీరొద్దిన్, నాయకులు జున్నూతుల మధుకర్ రెడ్డి,చదువుజయపాల్‌రెడ్డి, పైడి కుమార్, అడిగొప్పుల వెంకన్న, అడిగొప్పుల సంపత్,చింతల హరీష్‌రెడ్డి, వడ్డేపల్లి కొమురయ్య, గడ్డంకుమార్, గుంపుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ వెంకన్న ఆశయాలు నెరవేర్చడానికి వచ్చా

- బొమ్మ శ్రీరాంచక్రవర్తి



చిగురుమామిడి,నవంబర్22(మనంన్యూస్):అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని బొమ్మ వెంకన్న ఆశయ సాధన కోసం తాను కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించి ఓటు వేయాలని బొమ్మ శ్రీరాంచక్రవర్తి ఓటర్లను అభ్యర్థించారు.చిగురు మామిడి మండలంలోని ఇందుర్తి. ఓగులాపూర్. ముల్కనూర్. పీచుపల్లి, సీతా రాంపూర్, లంబాడి పల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని పేర్కొన్నారు. బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బిజెపి అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులను రద్దు చేస్తామని పేర్కొన్నారు .ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్ని కల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శిపైడిపల్లి శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, ముద్దు మాణిక్యం ఎంపిటిసి అచ్చ రవీందర్, బిజెపి నాయకులు, వంగర మల్లేశం, పోలోజు సంతోష్, గార్ల దాసు, సతీష్, బూదార్తి మహేందర్, చెప్పాల మురళీకృష్ణ, కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముంజ చంద్రయ్య, పెండోట రఘునాథ్, వివిధ గ్రామాల బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు కోసం ప్రత్యేక పూజలు



వీణవంక, నవంబర్ 22(మనం న్యూస్) :హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం బుధవారం మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో కొలువైన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడపగడపకు వెళ్లి కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియ ప్రారంభం



జ్యోతి నగర్, నవంబర్ 22,(మనం న్యూస్):రామగుండం నియోజకవర్గ పరిధిలోని నర్రశాలపల్లి, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగా రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ, దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్దులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు 331 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేక నియోజకవర్గ ప్రాంతాన్ని 24 రూట్స్‌గా విభజించి, 24 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక బృందాలలో మైక్రో అబ్జర్వర్ లను కూడా నియమించడం జరిగిందని, ఈ ప్రక్రియ మొత్తాన్ని మైక్రో అబ్జర్వర్ పరిశీలించి, మైక్రో అబ్జర్వర్ రిపోర్ట్ ఆన్ హోం ఓటింగ్ ఫామ్ లో అట్టెస్టెడ్ సంతకం చేయాలని తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి హోం ఓటింగ్ పోలింగ్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, 24 బృందాలకు సంబంధించిన సెక్టార్ అధికారులకు వాట్సప్ గ్రూప్‌గా జతపరిచి నిరంతరం సమాచారం తెలుసుకుంటూ,సూచనలు,ఆదేశాలు చేస్తున్నామని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అర్.ఒ. అరుణశ్రీ తెలిపారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఇంటి వద్దకు వెళ్ళవచ్చన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం ప్రక్రియను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, మన కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, మనకు నచ్చిన వారికి మనం ఓటు వేసుకోవచ్చని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు అర్.ఒ. అరుణశ్రీ సూచించారు. పోలింగ్ సమయంలో ఓటర్ క గోప్యత ఉండే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, రామగుండం నియోజకవర్గ పరిధిలో బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారులతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల ప్రచారం

వీణవంక, నవంబర్ 22(మనంన్యూస్):మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలోని శివాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కర్రె నాని, కోలిపాక శ్రీను, నాయకులు కొల్లూరి బాపురావు, పల్లెర్ల కిరణ్, సంధి సురేందర్‌రెడ్డి, దూలం సురే ష్, అర్సం శ్రీను, తిరుపతి, ప్రశాంత్, శ్రీను, శ్రీకాంత్, శంకర్, కనుకయ్య, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విందులో ఒక పార్టీ నేతల మధ్య ఫైటింగ్

- ఆత్మీయ సమ్మేళనానికి ముందు రోజు ఏర్పాటు చేసిన విందులో నేతల బాహా బాహి
- బీరు సీసాలతో కొట్టుకున్న నేతలు
- ప్రభుత్వ ఉద్యోగితో పాటు పాత్రికేయునికి గాయాలు
- ప్రజాప్రతినిధుల సమక్షంలో గలాటా
- ఓ సామాజిక వర్గానికి చెందిన ఫంక్షన్ హాల్‌లో రభస
- ఇంత జరిగిన ఫిర్యాదు చేసుకోకపోవడం గమనార్హం



ఆర్మూర్,నవంబర్ 22, (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఓ సామాజిక వర్గానికి చెందిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముందు రోజు నేతలు కార్యక్రమాల విధి విధానాలపై చర్చించడానికి ఒక ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం రాత్రి సమావేశం అయ్యారు. ప్రజా ప్రతినిధుల సమక్షంలో మాట మాట పెరిగి వ్యక్తిగత దూషణలతో చిందులు తొక్కినట్లు సమాచారం. మద్యం మత్తులో ఒకరిపై ఒకరు సీసాలతో దాడి చేసుకోవడంతో ఒక శాఖలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగితో పాటు ఒక పాత్రికేయునికి గాయాలైనట్లు తెలిసింది. మొదటగా ఒక ప్రభుత్వ శాఖకు సంబంధించిన వార్త కథనాన్ని ఎందుకు రాశారు అని పాత్రికేయున్ని ప్రశ్నించడంతో అక్కడ మొదలైన గొడవ కాలనీలో కుక్కల, పందుల బెడద ఎక్కువైందని అక్కడే ఉన్న నేతతో చెప్పడం ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకోవడంతో చిలికి చిలికి గాలి వానగా గొడవకు దారి తీసినట్లు తెలిసింది. గొడవ జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధులు అక్కడే ఉన్నట్లు సమాచారం. ఒక కార్యక్రమంపై చర్చించుకోవడానికి వచ్చి దాడులు చేసుకోవడం ఏంటని మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత జరిగిన ఫిర్యాదులు చేసుకోకపోవడం గమనార్హం.

### గడిచిన వారం రోజుల క్రితం ఇద్దరు నేతల మధ్య గొడవ

ఒక పార్టీకి చెందిన ఇద్దరు నేతల మధ్య గొడవ జరిగినట్లు ఆలస్యంగా తెలిసింది. ప్రాణ స్నేహితులుగా ఉన్న ఇరువురి మధ్య వ్యక్తిగత దూషణలతో దాడి చేసుకున్నట్లు సమాచారం. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఒక నేత తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. నేతలు ఆందోళన చెందుతున్నారు. నేతల మధ్య సైక్యత లేకపోవడం, పదేపదే గొడవలు జరుగడం ఆ పార్టీలోని ముఖ్యనేతకు మచ్చగా చెప్పోచ్చు.

## జీవన్‌రెడ్డి గెలుపు కోసం చిన్నారుల ఆరాటం

- చేతి గుర్తుకు ఓటువేయాలని కోరుతూ ప్రచారం



జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 22, (మనం న్యూస్): నియోజకవరగంలో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి గెలుపు కోసం మూడేళ్ల చిన్నారులు వినూత్నరితిలో ప్రచారంచేస్తూ అందరిని ఆకర్సిస్తున్నారు. గ్రామాల్లో పట్టణాల్లో రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ లభిస్తుండడంతో జీవన్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. 40 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉంటూ అందించారని ఈ సారి జీవన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని గ్రామాల్లో ప్రజలు ఎవరికి వారే తామే అభ్యర్థిమనే భావించి ప్రచారం చేస్తున్నారు.



అలాగే జగిత్యాల పట్టణం అశోక్ నగర్‌కు చెందిన సార ఆయన్స్‌రెడ్డి, సార ఆద్విరెడ్డి అనే మూడు సంవత్సరాల కవల పిల్లలు జీవన్‌రెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ జెండాలు పట్టుకుని, ఆరు గ్యారెంటీల కరపత్రాలను ప్రదర్శిస్తూ సోషల్ మీడియాలో ప్రచారంచేస్తున్నారు. పెద్దలు, అమ్మలు, అక్కలు, అన్నలు, మామాలు, తాతలు, అమ్మమ్మ, నానమ్మలు, ఉద్యోగులు, మేధావులతో పాటు అన్ని వర్గాల వారు చేతి గుర్తుకు ఓ టువేసి ఎల్లప్పుడు అందుబాటులో ఉండే జీవన్‌రెడ్డిని జగి త్యాల ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్ రోజు అన్ని తెలిసిన మీ రందరు జీవన్‌రెడ్డి చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.

## చెన్నూరులో బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించండి

- చెన్నూర్ బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్
- మందమరిలో బైక్ ర్యాలీతో ప్రచారం



మందమర్రి, నవంబర్ 22, (మనం న్యూస్): చెన్నూరు నియోజవర్గంలో బిజెపి అభ్యర్థి కమలం గుర్తుకు ఓటు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని బిజెపి చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి దుర్గం అశోక్ పేర్కొన్నారు. బుధవారం చెన్నూర్ నియోజకవర్గం మందమర్రిలో జెనసేన సైనికుల ఆధ్వర్యంలో 500 వందల బైకులతో ర్యాలీ పాల్గొన్నారు. అనంతరం మందమర్రి ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ పరిశ్రమ పెట్టి యువతకు ఉపాధి కల్పిస్తామని అంటున్నారు ఇంతకాలం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ముప్పై సంవత్సరాలుగా ఇక్కడి సంపదను దోసుకొని ఇతర రాష్ట్రాల్లో వేరే దేశాల్లో కంపెనీలు నెలకొల్పారు ఇప్పటి వరకు చెన్నూర్ నియోజకవర్గంలో ఏ ఒక్కరికీ నీ కంపెనీలో ఎందుకు పని కల్పించలేదు అనిఅన్నారు. ప్రజలు ఆలోచాలని కేవలం ఓట్ల కోసమే మాయ మాటలు చెపుతున్నారని ఈ మాటలు విని మోసపోకండని అన్నారు. వివేక్ ని నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మల్లీ ఐదు సంవత్సరాల పాటు గోసపడతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జనసేన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- రామగుండం టిఆర్ఎస్ పార్టి అభ్యర్థి కోరుకంటి చందర్




గోదావరిఖని, నవంబర్ 22, (మనం న్యూస్): ఈనెల 24న జరిగే సీఎం కేసిఆర్ ప్రజాఆశీర్వాద సభను ప్రజలు విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరి ఖని ప్రధాన చౌరస్తా వద్దగల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దశాబ్దికాలంలోనే కేసిఆర్ సారధ్యంలోనే రాష్ట్రం అన్ని విదాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. కేసిఆర్, కేటిఆర్ అండదండలతో రామగుండంను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని తెలిపారు. స్థానిక బిడ్డగా, నారామగుండం ప్రజల ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా వైద్యసదుపాయాలను అందించడం జరుగుతుందని చెప్పారు. జనత అంతేకాకుండా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంతో పాటు సీనియర్ సివిల్ కోర్టు భవనాలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ చే 30 కోట్ల రూపాయలతో ఐటిపార్కు ఫౌండేషన్, 102 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు డబ్బుల సంచులతో ఓటర్లను మభ్యపెట్టడానికి వస్తున్న వారిని ప్రజలు గమనించాలని అన్నారు. అభివృద్ధి కోసం పరితపించే నాయకునికే ప్రజాలోకం మద్దతు పలకాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో సమాజాభివృద్ధిని కాంక్షించే నాయకునికి ఉన్నత విలువలు కలిగిన నాయకునికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచింరారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటేసి భారి మెజారిటితో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నగరమేయర్ బంగి అనిల్‌కుమార్, సర్పంచ్ లక్ష్మిపతి, నాయకులు కౌశిక హరి, మాదాసు రామ్మూర్తి, నడిపెల్లి మురళీధర్ రావు, మెతుకు దేవరాజు, పిల్లి రమేష్, చిప్ప రాజేశం, దొమ్మెటి వాసు, మండ రమేష్ గౌడ్, డాక్టర్ శ్రీహరి, కంది చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలతో దూసుకెళ్తున్న కారు

- అశేష అభిమానుల్ని సంపాదించుకున్న సంజయన్న



జగిత్యాల, నవంబర్ 22, (మనం న్యూస్): జిల్లా అభివృద్దికి క్రుషిచేసిన పథకాలతో కారు గుర్తుతో బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ డా.సంజయ్‌కుమార్ ముందుకెళ్తున్నారు. ఈసందర్భంగా బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్, తాటిపల్లి, మోరపెల్లి, చర్లపల్లి గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రభుత్వఅభివృది సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో రహదారుల అభివృద్ధి, టవర్ దగ్గర



మార్కెట్‌తో పాటు పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చుట్టుపక్కల మార్కెట్లను అభివృద్ధి చేశామన్నారు. ఎక్కడా లేని విధంగా జిల్లాలో 4500 డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలకే తలమానికం అన్నారు. జగిత్యాల పట్టణంలో మజీఈద్, ఆలయాలకు నిధులు, కుల సంఘ భవనాలను అభివృద్ధి చేశామని, తెలంగాణ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం వల్లనే అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని అన్నారు. నిరుపేదల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వ మెనిఫెస్టో అని,అభివృద్ధికి సహకరించాలని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మెన్ దేశాయి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మండల గ్రామ నాయకులు, మహిళలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్‌శాఖ పటిష్టమైన చర్యలు
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పి సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్



జగిత్యాల, నవంబర్ 22, (మనం న్యూస్): శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్‌శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ద్రుష్టి సాధించడం జరిగిందని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు స్రుష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురిచేసిన, భయ భ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డిఎస్పీ రవీంద్రరెడ్డి, మెట్‌పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎసైలు ఉమాసాగర్‌లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

చిగురుమామిడి, నవంబర్ 22, (మనంన్యూస్): ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సతీష్ కుమార్ గెలుపే లక్ష్యంగా నవాబుపేట, ఇందుర్తి, కొండాపూర్, ఉల్లంపల్లి, రామంచ, ముది మాణిక్యం, చిగురుమామిడి 7 గ్రామాలలో ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు సతీమణి వర్ధా మహిళా అధ్యక్షురాలు అందే సుజాత మాజీ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్ ఉప సర్పంచ్ ముక్కెర పద్మ మహిళా కార్యదర్శి గొల్లపల్లి అరుణ మరియు సింగాపురం కిట్స్ కాలేజీ అధ్యాపక బృందం, నాయకులు అందే పరశు రాములుఅన్ని గ్రామాల ప్రజాప్రతినిధుల,ు నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్



గోదావరిఖని, నవంబర్ 22, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని రామగుండం కాంగ్రెస్‌పార్టి అభ్యర్థి మాక్సానింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం 8ఇంక్లైన్ కాలనిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజలను కలుస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయని శాసన సభ్యుడు మాయమాటలు చెప్పి మరోసారి ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. ప్రజాహితం కోరే కాంగ్రెస్ పార్టిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టితోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్య కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరించి తీరుతామని ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరికలు



జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 22, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ లీడర్స్, కమిటి మెంబర్స్ 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీర్‌పూర్ మండల్ అధ్యక్షులు మ్యాడ జనార్ధన్, ఐటి సెల్ జాయింట్ కన్వీనర్ భూమేశ్వర్ ఆధ్వర్యంలో భారతీయ పార్టీలో చేరగా జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతాపార్టి ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగ శ్రావణి వారికి కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి, జనరల్ సెక్రటరి ఆడెపు రమేస్, ప్రధాన కార్యదర్శి అప్పల జలెందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ, సీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య, మామిడిపెల్లి లింగన్న, సబ్బ దేవరాజం, వినోద్, రంజిత్, రవిచంద్ర, శేఖర్, వరుణ్, శ్రీరామ్, వంశి, రాజశేఖర్, విక్రమ్, కార్యకర్తలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## దమ్మయ్యపేట ఒడ్డెర కాలని పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు



జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 22, (మనం న్యూస్): తిరుమలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్న దేవి దమ్మయ్య పేట వడ్డెర కాలని పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాల రికార్డులను విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంత్రుప్తిని వ్యక్తంచేశారు. పాఠశాలకు విద్యార్థుల అందరు సకాలంలో హాజరుకావాలని, పది గంటల లోపు హాజరు పంపాలని, మధ్నాహ్న భోజనం, అల్పాహారం, మెను ప్రకారం ఉండాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సిఆర్‌పి తిరుపతి పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు

- బీజేపీ మంచిర్యాల అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి




మంచిర్యాల, నవంబర్ 22, (మనం న్యూస్): బీజేపీ అధికారంలోకి వస్తే పేదలకు ఉచితంగా ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బీజేపీ మంచిర్యాల అసెంబ్లీ అభ్యర్థి రఘునాథ్ హామీ ఇచ్చారు. మంచిర్యాల పట్టణం గౌతమి నగర్‌లో ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలను కలిసి వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కోసం బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కేవలం బీజేపీ పార్టీ తోనే సూపరి పాలన సాధ్యం అని బీజేపీ ప్రకటించి మానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందేలా రూపొందించడం జరిగింది, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు.

## ఓటు హక్కును అమ్ముకోవద్దు

- నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించండి
- ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టి,ప్రజాస్వామ్యాన్ని నిలబెడదాం
- జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి,లోకనాథ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సత్యనారాయణ




మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : ఓటు హక్కును అమ్ముకోవద్దని నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించాలని జై భారత్ సంస్థ జాతీయ కార్యదర్శి కే లోకనాథ్,సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ లు అన్నారు.బుధవారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జై భరత్ సంస్థ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య సదస్సు యాత్రలో భాగంగా పోస్టల్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం కల్పించే విధంగా జై భారత సంస్థ తరపున ప్రచారం చేస్తున్నామని,జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజాయితీపరులను ఎన్నుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని వారన్నారు.ప్రజలు చైతన్యవంతులై నిజాయితీపరులకు ఓటు వేసినప్పుడే ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి బోయ సుధాకర్, జాతీయ సహాయ కార్యదర్శి ఆంజనేయులు, మేకల మల్లేశం, మాధడి పద్మ,పుల్లె రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే దళితులకు న్యాయం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ గజ్జల స్వామి




మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోకన్వీనర్ గజ్జల స్వామి,మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం లు బుధవారం మంథని ప్రెస్ క్లబ్‌లో విలేకర్లసమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పేరిట దళితులను మోసం చేసిందని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీదర్ బాబును బలపరుస్తూ దళితులంతా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ సమావేశంలో మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, అధికార ప్రతినిధి తోకల మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ ఆర్ల నారాయణ,మంథని సమ్మయ్య, లింగయ్య, రొడ్డ రాజేశ్వరరావు, ఆరెళ్ల శ్రీధర్, మంథని కుమార్, పండుగ సన్నీ, దూడ పాక శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయద్దా.?

- చిల్లర రాజకీయాలను వెంటనే ఆపేయ్యాలీ
- సోషల్ మీడియాలో వార్నింగ్ నేతలపై చర్యలు తీసుకోవాలి
- మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు




మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : మంథని చౌరస్తాలో నడి రోడ్డుపై నిల్చుంటానని బీఆర్ఎస్ నేతలను వచ్చి నన్ను చంపమను అంటూ బుధవారం పోలీసులపై మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రాత్రి మహాముత్తారంలో ఓడేడు సర్పంచ్ బక్కారావుపై జరిగిన దాడిని ఆయన ఖండిస్తూ మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమాన్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. మంథనిలో రౌడీయిజం,గూండాయిజం చేసే సంస్కృతిని ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక బిఆర్ఎస్ అభ్యర్థి గురించి మాట్లాడితే బక్కన్నకు పట్టిన గతే కాంగ్రెస్ నాయకులకు పడుతుందని సోషల్ మీడియాలో వార్నింగ్ ఇచ్చిన బీఆర్ఎస్ నేతపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీదర్ బాబు అన్నారు. మంథని శాంతియుత ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయవద్దా అని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ప్రభుత్వాన్ని శ్రీదర్ బాబు ప్రశ్నించారు. బక్కన్న అనే వ్యక్తి ప్రజాస్వామ్య విధానాలపై నమ్మకంతో ఒక గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డ వ్యక్తి అని ఇలాంటి చిల్లర రాజకీయాలను వెంటనే ఆపేయ్యాలని లేదంటే తగిన పరిణామాలను ఎదుర్కోవల్సి వస్తుందని శ్రీదర్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిలి ప్రసాద్,శశిభూషణ్ కాచే,ఒడ్నాల శ్రీనివాస్,పల్లవి, మూల సరోజన రెడ్డి,గోటికారి కిషన్ జి,సీనియర్ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో దూసుకుపోతున్న కారు

- 50 ఏళ్లలో గుడ్డి గుర్రాలకు పండ్లు తోమారా
- మంత్రి కొప్పుల కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్ళీ చీకటి రోజులే
- మళ్లీ ఆ రోజులు కావాలా? పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు కావాల్నా...?
- మళ్లీ అలాంటి దిక్కుమాలిన పాలన కావాలా..?



దర్మపురి, నంబర్ 22, మనం న్యూస్: ధర్మపురి మండలం తిమ్మాపూర్, బూరుగుపల్లి, రాయపట్నం గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఈరోజు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారిని బతుకమ్మలతో నుదుట తిలకం దిద్ది స్వాగతం....భారీ ఎత్తున కొప్పుల ఈశ్వర్ గారికి మద్దతుగా తరలి వచ్చిన ప్రజలు...ప్రచారంలో దూసుకుపోతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండాయి. ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడన్నా అమలవుతున్నాయా? ఆలోచించాలని కోరుతున్నా..కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీటికి ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు మళ్లీ ఆ దిక్కు మాలిన పాలన రాష్ట్రం కావాలా? అని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ పక్క ఆనుకొని కర్ణాటక ఉంటుంది. ఆ రాష్ట్రంలో రైతుబంధు లేదు, కరెంటు లేదు, నీళ్లు వస్తలేవు, రైతుబీమా లేదు, ఆడపిల్లల పెళ్లి చేసుకుంటు కల్యాణలక్ష్మి రాదు, ముసలివారికి ఆసరా పింఛన్లు రావడం లేదని, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం వారి ప్రవర్తన విభిన్నంగా ఉంది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది, కాంగ్రెస్ పార్టీ మంత్రి సూటి ప్రశ్న అడిగారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు..ఈ సంక్షేమ పథకాలు అక్కడ అమలు చేసి, తెలంగాణ లో మాట్లాడాలి, గత 50 సంవత్సరాలు రాష్ట్రం లో దేశంలో పాలించింది కదా మరి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టడం లేదు..ఎప్పుడు గుడ్డి గుర్రాలకు పండ్లు తోమారా.. అని మంత్రి అన్నారుకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుగుతూ ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నడు. ఆయనకు, మీ అందరికీ గుర్తు చేస్తున్నా. 75 స్వాతంత్ర్యం అనంతరం ఒక్కఛాన్స్ కాదు.. మన రాష్ట్రంలో పది చాన్స్‌లు ఇచ్చాం. 50 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. ఇదే నేను ధర్మపురి లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో ఉంది కానీ, వారి పరిపాలనలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు, కాలిపోయే మీటర్లు, అర్ధరాత్రి దొంగోలే వచ్చే కరెంటు.. దానికి కాపాలా కాసేందుకు వెళ్లి ఎవరు పాముకుట్టి చనిపోతారో తెలియదు. తేలుకట్టి, కరెంటు షాక్ తగిలి చనిపోతారో తెలియని పరిస్థితులుండే.మళ్లీ ఆ రోజులు కావాలా? పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు కావాల్నా? మళ్లీ అలాంటి దిక్కుమాలిన పాలన కావాలా?ధర్మపురి నాకు ఒక వ్యవసాయ క్షేత్రం, ఈ పొలంలో ఏ మడికి నీళ్లు అందుతుందో లేదో, ఎం సమయంలో కలుపు తొలగించి, సకాలంలో ఎరువు, వాడాలి, అనేదే నా తపన.. తెలంగాణలోని నాలుగుకోట్ల మంది కేసీఆర్ కుటుంబమే. తొమ్మిదేళ్ల పరిపాలనలో 65లక్షల మంది రైతులకు 65వేలకోట్ల రైతుబంధు ఖాతాల్లో వేసిన కేసీఆర్ పెద్దన్న కాదా? నెలకు 44లక్షల మంది పెద్ద మనుషులు, వితంతువు, దివ్యాంగులు, నేతన్నలు, గీతన్నలకు పెన్షన్ ఖాతాల్లో వేస్తున్న మీ కుటుంబ సభ్యుడు కేసీఆర్ కాదా?.ఇవాళ ఇంటి ముందు నల్లా తిరుగుతుందంటే.. ఆ నల్లా నుంచి నీళ్లు వస్తున్నయంటే.. నీళ్ల బాధ మా ఆడబిడ్డలకు తప్పించింది పెద్ద కేసీఆర్ మీ కుటుంబ సభ్యుడు కాదా? 12లక్షల మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ.8వేలకోట్లు ఖర్చు చేసి లగ్గం చేసిన మేనమామ కేసీఆర్ కాదా? 14లక్షల మంది ఆడబిడ్డలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి చేయించి.. మాతా శిశు మరణాలు తగ్గించి.. ఈ రోజు 30శాతం నుంచి 60శాతం డెలివరీలు గవర్నమెంట్ ఆసుప్రతుల్లో జరుగుతున్నాయంటే.. నేను రానుబిడ్డో సర్కారు దవాఖాన నుంచి.. నేను సర్కారు దవాఖానకే పోతా.. అక్కడ మా మేనమామ కేసీఆర్ ఇచ్చిన కేసీఆర్ కిట్ ఇస్తడు అనే పరిస్థితి వచ్చిందంటే కేసీఆర్ కుటుంబ సభ్యుడు కాదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.పెద్ద కేసీఆర్ మీ కుటుంబ సభ్యుడు కాదా? గొల కురుమలు ఆలోచించాలి. 12వేలకోట్లతో గొల్లకురుమలకు కులవృత్తిని బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున జీవాలను అందించి పశుసంపదను రెట్టింపు చేసింది కేటీఆర్ కాదా? గంగపుత్రులు గుర్తించాలి. ఇవాళ చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసి, చెరువులను బాగు చేసి, మోపెడ్‌లు ఇచ్చి, వలలు ఇచ్చిన, బోట్లు ఇచ్చి ఫిషరీలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్ మీ అన్న కాదా? చెట్ల పన్ను మాఫీ చేసి గౌడన్నలకు అండగా నిలిచింది కేసీఆర్ కాదా..? అని గుర్తు చేశారుగుర్తుకు అభివృద్ధి కి ఓటు వేయాలని మంత్రి ప్రజలను అభ్యర్థించారు.

## అధికారం కోసం నన్ను అంతం చేయాలని చూస్తుండ్లు

- అరాచకాలు చేస్తూ అబద్దపు ప్రచారాలు చేస్తుండ్లు
- మీనాజీపేటకు బక్కారావ్ ఎందుకు వెల్లారని విచారణ చేయాలి
- బీసీ, ఎస్సీలు కాంగ్రెస్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలి
- మీనాజీపేట ఘటనపై డివిజన్ ఎన్నికల అధికారికి ఫిర్యాదు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలో ఒకే కుటుంబం 40ఏండ్లు పరిపాలన చేసి మళ్లీ ఈసారి కూడా అధికారంలోకి రావాలని అడ్డుగా తనను అంతం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మహాముత్తారం మండలం మీనాజీపేటలో మంగళవారం రాత్రి జరిగిన సంఘటనపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి,మంథని ఆర్డీఓ హనుమా నాయక్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథనిలో మళ్లీ బ్రాహ్మణీజం నీతిని బయపడుతాందన్నారు. నేర చరిత్ర ఉన్నోళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ మంథనిలో అరాచకాలు చేస్తూ తమపై అరోపణలు,అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన వివరించారు.మాజీ నక్సలైట్లు,రౌడీయిజం చేసోటోళ్లను ఎమ్మెల్యే అభ్యర్థి ప్రోత్సహిస్తున్నాడని అన్నారు.మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో మందికి తుపాకులు ఇప్పించిన చరిత్ర ఆయనదేనని అన్నారు.ముత్తారం మండలం ఓడేడ్ గ్రామ సర్పంచ్ బక్కారావుకు మహాముత్తారం మండలం మీనాజీపేటలో ఏం పని ఉందని ఆయన ప్రశ్నించారు. ఎలక్షన్ ఏజెంట్ కాకుండా అర్ధరాత్రి వెళ్లడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. ఓటర్లకు డబ్బులు పంచే క్రమంలో అక్కడ ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మండల రాజిరెడ్డి,అనిల్‌రెడ్డి అడ్డుకుంటే దాడికి పూనుకున్నారని,ఈ ఘర్షణలో రాజిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయన్నారు.ఈ ఘర్షణలో ఎలాంటి గాయాలు కాకుండా తానే గాయం చేసుకుని తమపై అబండాలు వేస్తున్నారని ఆయన అన్నారు.జరిగిన సంఘటనపై బాధ్యత వహించాలని డిమాండ్ చేయాల్సింది పోయి పుట్ట మధూ నీ అంతు చూస్తా,నిన్ను చంపేస్తా అంటూ బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై ఉన్కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయాలంటూ బక్కారావు పిలుపునివ్వడం సరైంది కాదన్నారు.దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.తాను ఎన్నికల ప్రచారంలో ఉంటే తనను టార్గెట్ చేస్తూ అంతం చేస్తానని నినాదాలు చేయడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సమాదానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తన చేతికి గాయం చేసుకున్న బక్కారావు పోలీసులకు ఫిర్యాదు చేస్తే అందులో తన పేరును నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు.ముత్తారం మండలం ఓడేడ్ సర్పంచ్ బక్కారావు మీనాజీ పేటకు ఎందుకు వెళ్లాడనే కోణంలో పోలీసులు విచారణ చేయలేదని ప్రశ్నించారు. ఆనాడు దామెరకుంటలో జరిగిన హత్యలకు కారకులు ఎవరో ప్రజలు గమనించాలన్నారు.ఎన్నికల్లో గెలువాలని ఇప్పటికే గడియారాలు,ఆ గడియారాల్లో డబ్బులు పెట్టి పంచారని,భయ బ్రాంతులకు గురిచేసేలా ఆటో అద్దాలు ధ్వంసం చేశారని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రోత్సహంతో దాడులు చేస్తూ అందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కారణమంటూ విషం చిమ్ముతున్నారని అన్నారు.ఇప్పటికైనా బీసీలు, ఎస్సీలు మేల్కొవాలని పిలుపునిచ్చారు.బ్రాహ్మణీయ పాలన ఉన్నంత వరకు బీసీలు, ఎస్సీలపై దాడులు జరుగుతూనే ఉంటాయన్నారు. మీనాజీపేట సంఘటనపై ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తగరం సుమలత-శంకర్ లాల్, సెగ్గం రాజేష్, ఆరెపల్లి కుమార్, నక్క శంకర్, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- మాజీ మావోయిస్టు నేత బంగారపు చంద్రన్న




మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై మంగళవారం రాత్రి మహా ముత్తారం మండలం మీనాజీ పేటలో జరిగిన దాడిని మాజీ మావోయిస్టు నేత బంగారపు చంద్రన్న తీవ్రంగా ఖండించారు.బుధవారం ఆయన మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ ఈ దాడిపై మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాజీ నక్సలైట్లకు లైసెన్సు లేని తుపాకులు కత్తులు ఇచ్చి దాడులు చేస్తున్నారని మధుకర్ చెప్పడం ఆయన దిగజారుడు చర్యకు నిదర్శనం అన్నారు.కొన్ని దశాబ్దాలు ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు పోరాటం చేసిన తమను పుట్ట మధుకర్ అవమానపరిచేలా ప్రకటనలు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. నక్సలైట్లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఇచ్చిన హామీపై లొంగిపోయిన నక్సలైట్ల విషయంలో ఎలాంటి సానుకూల చర్యలు చేపట్లేదని తెలిపారు. ఐదు ఎకరాల భూమి రెండు గుంటల ఇంటి స్థలం ఇప్పిస్తానని పుట్ట మధుకర్ ఇచ్చిన హామీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిలబెట్టుకోలేకపోయాడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాము కూడా తమ వంతు సహకారం అందించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో తామంతా పుట్ట మధుకర్ కు అండగా ఉన్నామని అప్పుడు తమ వద్ద ఆయుధాలు కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుపరచలేదని ఆయన గుర్తు చేశారు.దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబడుతున్న ఎన్నికల్లో పాల్గొనే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఈ విషయాన్ని మరిచి మాపై కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తూ రాజకీయలబ్ధి పొందాలనుకుంటున్నారని అన్నారు.వారి చర్యలను విద్యార్థులు, మేధావులు,ప్రజాస్వామ్యవాదులు గ్రహించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ నక్సలైట్లు కొమురయ్య, చంద్రు శ్రీనివాస్, యేసుల పోచం, జంజర్ల శ్రీను, బొమ్మ బాపురెడ్డి, కండె గట్టయ్య,గాడెపు బానేష్,అడప శంకరయ్య,పావిరాల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ బందు

- ఓడేడ్ సర్పంచ్ బక్కారావు మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నా రామగిరి మండలం కాంగ్రెస్ నాయకులు
- మహిళా అని కూడా చూడకుండా వెంబడించి దాడి చేసిన వైనం
- ఎన్నికల ముందే మొదలు పెట్టిన గుండా రౌడీ రాజకీయం
- ఎలక్షన్ తర్వాత పరిస్థితులు ఇంకా ఎలా మారుతాయో ??



రామగిరి, నవంబర్ 22, మనం న్యూస్ : మంగళవారం మహా ముత్తారం మండలం లోని మీర్జా పేట కృష్ణాపురంలో మంథని నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు తరుపున ప్రచారం చేయడానికి ఓడేడు సర్పంచ్ బక్కన్న వారి సతీమణి ప్రచారం చేసి తిరిగి వస్తుండగా, మంథని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వారి అనుచరులు, ఓడేడు గ్రామంనికి సంబంధించిన సర్పంచ్, ఆయన ప్రజా ప్రతినిధి, ఒక మహిళ సోదరమని దాడి చేశారని, విచక్షణ రైతంగా కారు అద్దాలు పగల గొట్టి, కత్తులతో, వారిపై దాడి చేసి హత్య ప్రయత్నం చేయడాన్ని రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. వాహనంలో వున్నా బక్కన్న సతీమణి పద్మ మరొకరు దుండగుల నుండి తప్పించుకొని పారిపోతుంటే, నడి రోడ్డు పై మహిళను తరుముకుంటూ వెళ్లినట్లు సమాచారం. దాంతో దుండగుల పై గ్రామస్థులు ఎదురు దాడి చేసేసరికి పారిపోయినట్లు స్థానికులు చెప్పారని తెలిపారు. ఒక వైపు ఎన్నికలు సమీపిస్తున్న వేళ నడ్డి రోడ్డుపై ఒక సర్పంచ్ పై అధికార పార్టీ బిఆర్ఎస్ దాడి చేయడం సిగ్గు పడాల్సిన విషయమని స్థానికులు బిఆర్ఎస్ పై తీవ్రంగా మండిపడుతున్నారు. వెంటనే దాడి చేసిన బీఆర్ఎస్ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాల నుండి హత్యలు, ఈ ప్రాంతంలో అలజడలు సృష్టించే విధంగా మంథని ప్రాంతం ఉందని. అలజడలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని ఆలోచనతో ఈ ప్రాంతం శాసనసభ్యులు ధుద్దిల్ల శ్రీధర్ బాబు అనేకమార్లు పోలీస్ అధికారులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కూడా ఫలితం శూన్యంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యూత్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి గురించి అవగాహన సదస్సు



రామగిరి, నవంబర్ 22, మనం న్యూస్ : రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల బేగంపేట్ గ్రామంలో మంగళవారం రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు, రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరినీ ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని కొరారు. ఎవరికైనా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని రామగిరి ఎస్ఐ కటికే రవి ప్రసాద్ తెలిపారు.

# అభ్యర్థులకు రక్షణ కల్పించాలి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మంథని అభ్యర్థి, స్టేట్ ఈసీ మెంబర్ అజిత్ కుమార్ సాగి




మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : పోటీ చేసే అభ్యర్థులకు ర క్షణ కల్పించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మంథని నియోజకవర్గం అభ్యర్థి, స్టేట్ ఈసీ మెంబర్ అజిత్ కుమార్ సాగి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం జరిగిన దాడులు, పోటీ చేసే అభ్యర్థులను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ఉన్నాయని,చిన్న పార్టీల ఇండిపెండెంట్ అభ్యర్థులు, భయబ్రాంతు లకు గురవుతున్నారని తెలిపారు. ప్ర .దాన ఎన్నికల కమిషనర్ మంథని ని యోజక వర్గంవర్గాన్ని,పూర్తిగా అదుపు లో తీసుకొని రక్షణ కల్పించితే గాని, ప్రచారం చేసే అవకాశం లేదని అన్నా రు. ఎన్నికల ప్రధాన అధికారి దీనిపై స్పందించే వరకు,ఎన్నికల ప్రచారం నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అ భ్యర్థి నైనా తను తప్పుకుంటున్నట్లు,ప్రధాన అధికారి తగు రక్షణ ఇచ్చిన తర్వాతనే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మళ్లీ ఓటు అడగను

- కరెంట్ కావాలా కాంగ్రెస్, బీజేపీ లు కావాలా ఆలోచన చేయాలి.
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి...



జమ్మికుంట,నవంబర్22(మనంన్యూస్):తెలంగాణరాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 26వ 27వ 28వ వార్డులలో మండలంలోని సైదాబాద్ గ్రామ లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాలలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ మూడోసారి కెసిఆర్ ప్రభుత్వమే వస్తున్నప్పుడు ఇక్కడ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూడా బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ఆయన అన్నారు. వేరే పార్టీలకు ఓటు వేస్తే ఆ ఓటు దుర్వినియోగం అవుతుందని అన్నారు. ఒకసారి ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ఆలోచించి 24 గంటల ఉచిత కరెంటుతో పాటు 19 వేల కోట్ల రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ ఎన్నికల సందర్భంగా కొత్త మేనిఫెస్టోలో తెలంగాణ ప్రజల కోసం మరికొన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ 3000 చొప్పున ఆర్థిక సాయం అందించనున్నామని అన్నారు. రేషన్ మీద ప్రతి కుటుంబానికి సన్న బియ్యం కూడా అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీని రూ15 లక్షలకు పెంచుతామని, ఇంట్లో ఎవరైనా అకాల మరణం చెందితే వారికోసం ప్రభుత్వమే కెసిఆర్ ధీమా ఇంటి ఇంటికి భీమా పథకాన్ని ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి రూ 5 లక్షల అందిస్తామని అన్నారు. రైతు బంధు కూడా రూ16000 పెంచుతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కెసిఆర్ ని ఒప్పించి రూ1000 కోట్లు తీసుకువచ్చి హుజరాబాద్ ని అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మిగిలిపోయిన రోడ్లు, భవనాలు, దేవాలయాలు అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలో లేక మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్ కావాలో మోటార్ల దగ్గర మీటర్లు పెడతామన్న బిజెపి కావాలో మీరే ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలకు సమస్యలన్నీ పరిష్కారం చేస్తా

- కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్





వేములవాడ,నవంబర్22(మనంన్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ముంపు గ్రామ ప్రజలకు అండగా ఉంటా, మీ సమస్యలన్ని పరిష్కారం చేస్తానని కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ హామి ఇచ్చారు. గత పదేళ్లుగా మీ సమస్యలు కష్టాలు, తెలిసిన మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో నిర్వహించిన సమావేవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజల త్యాగం వెలకట్టలేనిదన్నారు. ప్రజలు కోల్పోయిన భూమికి బిఆర్ఎస్ ప్రభుత్వం సరైన నష్టపరిహారం ఇవ్వకపోగా వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. ఆనాటి నుండి నేటి వరకు ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉండి అలుపెరగని పోరాటం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలకు పరిష్కారం చేస్తానని హామి ఇచ్చారు. ఎన్నికల్లో పోటి చేసే అవకాశవాదులు కేవలం అధికారం కోసమే ప్రజల వద్దకు వస్తారని, ప్రజల కష్టాలను పట్టించుకోరని తెలిపారు. గతంలో ముంపు గ్రామాల ప్రజలు పడ్డ కష్టాలు, కన్నీళ్లు ఎవ్వరు మర్చిపోవద్దన్నారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారి మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరు సంతోషంగా ఉండే పాలన కోనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముంపు గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా పెరుగుతున్న వలసలు



- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్,నవంబర్22(మనంన్యూస్):ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామం, రూప్లా నాయక్‌తాండ, ఇందల్వాయి తాండ, ఎత్తు తండా గ్రామాలలోని బిజేపి, కాంగ్రెస్ కార్యకర్తలు 400 మంది యువకులు గులాబి గూటికి చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో ఎంపి రమేష్ నాయక్, గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పేదలు ఎదుర్కొన్న కష్టాలు, నేడు టిఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలందరికి తెలుసని అన్నారు. బిజేపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కాని రైతు బంధు, దళితబంధు, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రాష్ట్ర ప్రజలందరికి మేలు చేస్తున్నాయన్నారు. ఈప థకాలనే కేంద్ర ప్రభుత్వం కాపి కోడుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలందరి ఆదరణ పోందుతున్న బిఆర్ ఎస్‌లో అన్ని పార్టిల నాయకులు, కార్యకర్తలు చేరుతున్నట్లు తెలిపారు.

## ఇందిరా గాంధీ పాలనను విమర్శించే అర్హత కెసిఆర్‌కు లేదు

- వివేక్ వెంకటస్వామిపై ఐటి, ఈడి దాడులు సరికాదు
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్,నవంబర్22(మనం న్యూస్):ఇందిరా గాంధీ పరిపాలనను విమర్శించే అర్హత తెలంగాణ సిఎం కెసిఆర్‌కు లేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్‌రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి మాజీ ఎంపి, ప్రస్తుత చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇండ్లు, వ్యాపార కేంద్రాలపై ఇన్కమ్ టాక్స్ ఐటి, ఈడి దాడులు చేయడం ఒక రకమైన కేంద్ర రాష్ట ప్రభుత్వాల అణచివేతకు నిదర్శనమన్నారు. అభ్యర్థుల నామినేషన్ తేదీ నుండి పోలింగ్ తేదీకి ఉన్న మధ్య కాలంలో ఒక పోటీ చేస్తున్న అభ్యర్థి పై ఇలాంటి చర్యలు అప్రజాస్వామికమన్నారు. ఈ దర్యాప్తు సంస్థలు నామినేషన్ ముందుగానీ, పోలింగ్ తర్వాత గాని చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థి ఉన్నప్పుడు ఐటి, ఈడి దాడులు చేయడం సరికాదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకటే అని వివేక్ వెంకటస్వామి గ్రహించడం మూలంగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. అందుమూలంగానే ఇలాంటి దాడులు జరుగుతున్నాయన్నారు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ కుట్రగా భావిస్తున్నామని కొరివి వేణుగోపాల్ అన్నారు. సిఎం కెసిఆర్ ఇందిరమ్మ పాలనను పదేపదే విమర్శించడం సరికాదన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే నక్సలైట్ల రాజ్యమా అని మాట్లాడడం కెసిఆర్ ను రాజకీయ అజ్ఞానిగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. కెసిఆర్ సామాజిక వర్గానికి సంబంధించిన దొరలు, భూస్వాములు, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పెట్టినందుకు 1977 సార్వత్రిక ఎన్నికల్లో జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. కాని అదే ప్రజలు 1980లో బై ఎన్నికల్లో ఇంద్ర గాంధీ పాలనే కరెక్ట్ గా ఉందని మళ్లీ ఆమెకే పట్టం కట్టారన్న విషయం మీకు తెలియదా..! అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం లు దేశానికి చేసిన సేవలు సీఎం కెసిఆర్ కు తెలవదా అని ప్రశ్నించారు. ఇందిరాగాంధీ పరిపాలన ను విమర్శించే స్థాయి కేసీఆర్ కు లేదన్నారు. ఇంద్ర గాంధీ తెచ్చిన సంస్కరణలు ఇంతవరకు ఎవరు చేయలేదన్నారు. ఇంద్ర గాంధీ పరిపాలన అంతర్జాతీయ స్థాయిలో గుర్తి ంపు పొందింది అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసి డెమోక్రటిక్ ఫ్రంట్ తరపున కొరివి వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

## అభ్యర్థుల చరిత్ర చూసి ఓటేయండి

- కబ్జాదారులు, అవినీతి పరులను తరిమికొట్టండి..
- బిజెపి కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్



కొత్తపల్లి, నవంబర్ 22 (మనం న్యూస్):రాబోయే ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల చరిత్ర చూసి ఓటేయాలని, కబ్జాదారులు, అవినీతి పరులను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని బిజెపి కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి, నల్లగుంటపల్లి, దుర్శేడు గ్రామాల్లో ఆయన బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేస్తోన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అవినీతి, కబ్జాలకు ఆలవాలంగా మారారని ఆరోపించారు. ఇడి కేసులు, భూ కబ్జాల కేసులున్న వారికి ఏ విధంగా ఓటేస్తారని ప్రశ్నించారు. చేగుర్తి ఇసుక రీచ్‌లో కెటిఆర్, గంగుల వాటాదారులుగా ఉంటూ కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని సంజయ్ ఆరోపించారు. ఈ ఇసుక రీచ్ కోసం ప్రత్యేకంగా రోడ్లు వేసుకుని పెద్ద పెద్ద వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారని, దీని వల్ల ఇక్కడి ప్రజలు దుమ్ము, శబ్ద కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ ఇస్తానన్న ఫ్రీ యూరియా ఇయ్యనేలేదన్నారు. సబ్సిడీలు బంద్ పెట్టి రైతు బంధు పేరుతో ఎకరానికి 10 వేలు మాత్రమే ఇస్తే మోదీ ఒక్క ఎకరానికి ఎరువులు, సాయం పేరిట 20 వేలకు పైగా రైతులకు లాభం చేస్తున్నారన్నారు. నల్లగుంటపల్లిల్లో దళిత బంధు ఇచ్చి 30 శాతం కమీషన్ తీసుకున్న ఘనత బిఆర్ఎస్ నాయకులదన్నారు. బీసీ బంధుకు వాటా దొబ్బారని, ఇక వాళ్లు ప్రజలకు చేసిన మేలేందని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రశ్నిస్తూ ప్రజలకు చెబుతుంటే గంగులతనపై దుష్ప్రచారం చేస్తున్నారని, రేపో మాపో మార్ఫింగ్ చేసి దొంగ ఆడియో, వీడియోలు సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని సంజయ్ పేర్కొన్నారు. గంగుల నీకు ధైర్యముంటే, మొగోడివైతే నేరుగా కొట్లాడు అవినీతి, అభివృద్ధి, ఆస్తులపై చర్చకు రా చేతగాని పిరికిపందలా దుష్ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు

## అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్



రాజన్నసిరిసిల్లా,నవంబర్22(మనంన్యూస్):ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని బిఆర్ఎస్ పార్టి అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావును భారి మెజారిటితో గెలిపించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్, మాజి ఎంపి వినోద్‌కుమార్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరుకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మెనిఫెస్టోలోని అంశాలను ఓటర్లుకు వివరించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్ పార్టీ క్యాడర్ ను కోరారు. బుధవారం వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో పార్టి మండల ప్రజాప్రతినిధులు ముఖ్యకార్యకర్తలతో సమావేవమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఓటరును కలిసి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావును భారీ ఓట్ల మెజారిటితో గెలిపించుకోవాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు క్రుషి చేయాలని పార్టీ క్యాడర్ ను కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈసమావేశంలో వేములవాడ జెడ్పిటీసీ రవి, ఎంపిపి వజ్రవ్వ బాబు, పార్టీ మండలాధ్యక్షులు ప్రవీణ్, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, ప్యాక్స్ చైర్మెన్ క్రుష్ణదేవరరావు, సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మికులకు ఓటు అవగాహన సదస్సు



జ్యోతినగర్, నవంబర్ 22 (మనం న్యూస్) : రామగుండం నియో జకవర్గ పరిధిలో జిల్లా అధనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో),అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం ఆర్ ఎఫ్‌సిఎల్ కార్మికులకు ఓటు అవగాహన సదస్సును బుధవారం నిర్వ హించారు. అదే విధంగా చైతన్య రథంతో కళా జాతర బ్రుందం కళాకా రులచే ఓటు ప్రాధాన్యత గురించి గేయ, ఆట, పాటలతో కార్మికులకు తెలి యజేశారు. ఈనెల 30 న ప్రతి ఒక్క కార్మికుడు తన ఓటు హక్కును విని యోగించు కోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో రామగుండం మున్సి పల్ కమీషనర్ సిహెచ్ .నాగేశ్వర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రావుఫ్ ఖాన్, రామగుండం నోడల్ అధికారి స్వరూపరాణి, ఆర్‌ఎఫ్‌సిఎల్ సిబ్బం ది సోమనాథ్, వరణ్య శుక్ల, కళా జాతర బ్రుందం కళాకారులు, జూనియర్ అసిస్టెంట్లు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆర్‌ఎఫ్‌సిఎల్ కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ వంగల దివ్య



వేములవాడ, నవంబర్ 22 (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ వంగల దివ్య శ్రీనివాస్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికి అను నిత్యం అందుబాటులో ఉండే మంచి వ్యక్తిగా,ప్రజల బాధలు తెలిసిన నాయకుడు ఆది శ్రీనివాస్ అన్నారు. నాలుగు సార్లు ఓడిన బీసీ బిడ్డను గెలిపించుకోడానికి తాము సైతం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.నాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని అవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ స్వరాష్ట్రం సాధన కోసం ఎన్నో కేసుల పాలై జైలుకు కూడా వెళ్ళామని గుర్తు చేశారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు.వేములవాడ లో పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేస్తామని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఉద్యమకారులందరూ ఆది శ్రీనివాస్ కు అండగా ఉండాలన్నారు.ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు చేశారు.తదనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీలోకి వచ్చిన కౌన్సిలర్ వంగల దివ్య శ్రీనివాస్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్యమ నాయకుల ఆశీర్వాదంతో ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు .కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధిపత్య రాజకీయాలను అంతం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల పిలుపు



సిరిసిల్ల అర్బన్, నవంబర్ 22 (మనం న్యూస్):తెలంగాణలో ఆధిపత్య రాజకీయాలను అంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర సమన్వయకర్త సాయిని నరేందర్, సామాజిక తెలంగాణ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ వెన్నపూజ పరశురాజ్‌లు పిలుపునిచ్చారు. దోపిడి పాలనను అంతం చేద్దాం తెలంగాణను రక్షించుకుందాం అనే పేరిట బుధవారం సిరిసిల్ల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశా రు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో జరిగి న కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పా టుతో రాష్ట్రం బాగుపడుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరి గి, స్వయం పాలన ద్వారా అభివృద్ధి చెందుతుందని నమ్మి కెసిఆర్‌కు రెండు పర్యాయాలు అధికారం అప్పగిస్తే ఆధిపత్య రాజకీయాలతో అన్ని వర్గాలను అణచివేసారని ఆరోపించారు. తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి కెసిఆర్ ను గద్దెనెక్కించిన ఉద్యమకారులే ఆయనను గద్దె దించే పోరులో ముందుండాలని పిలుపునిచ్చారు. దుష్ట పాలన అంతం ఉద్యమకారుల పంతంగా మారాలని, నిరుద్యోగులను చెరబట్టిన ఆ ముగ్గురిని ఓడించడం కోసం నిరుద్యోగులు వేలాదిగా సిరిసిల్ల, కామారెడ్డి, సిద్ధిపేటకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పోలీసుల ఫ్లాగ్‌మార్చ్‌లో ఎన్నికల రూల్స్ పాటించాలి

- సిరిసిల్లా పట్టణ సిఐ ఉపేందర్



రాజన్నసిరిసిల్లా,నవంబర్22(మనంన్యూస్):శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బుధవారం సిరిసిల్లా పట్టణ కేంద్రంలో బిఎస్ఎఫ్ జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికి పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి సిరిసిల్లా పట్టణంలోని నేతన్న చౌక్‌వద్ద నుండి సంజీవయ్యనగర్, అనంతనగర్, అశోక్‌నగర్, పద్మనగర్, అంబికనగర్, జేపి నగర్, లలితనగర్, రాజీవ్ నగర్ వరకు బిఎఫ్ఎస్ బలగాలు, జిల్లా పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందుల లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్‌మార్చ్‌లు అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈఫ్లాగ్ మార్చ్ కార్య క్రమంలో ఎస్సై మల్లేషం, ఆర్ఎస్సైలు రాజు, రమేష్, పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 62లక్షల 72వేల 360

- కోటి 19లక్షల 97వేల 360రూపాయలు విడుదల

పెద్దపల్లి, నవంబర్ 22(మనం ప్రతినిధి) : తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 62లక్షల 72వేల 360 రూపాయలలో, కోటి 19లక్షల 97వేల 360రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 62లక్షల 72వేల 360రూపాయలు నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి కోటి 19లక్షల 97వేల 360రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 42లక్షల 75వేల రూపాయల నగదును విడుదల చేయలేదని జిల్లా కలెక్టర్ ఆప్రకటన లో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి-విజల్‌యాప్ ద్వారా ఇప్పటి వరకు 171ఫిర్యాదులు, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1475 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రశాంత్‌రెడ్డి గెలవాలని మూడు గైండ్ల సంఘాల యువకుల పాదయాత్ర



భీంగల్,నవంబర్22(మనం న్యూస్) : వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపు కోరుతూ భీంగల్ పట్టణంలోని 5,6 వార్డుల్లోని 164,165 బూత్‌లకు చెందిన సుమారు 200 మంది యువకులు లింబాద్రి గుట్టకు పాదయాత్ర గా వెళ్లారు. పట్టణంలోని నందిగల్లి మీదుగా ముచ్‌కూర్ చౌరస్తా, పురాణిపేట నుండి కోండపై వరకు పాదయాత్ర కోనసాగింది. దారి పోడవునా ప్రశాంతరెడ్డి జిందాబాద్, కారు గుర్తుకు ఓటు వేయాలి అనే నినాదాలు చేశారు. కోండపైకి చేరుకున్న యూత్ సభ్యులు మెట్ల మార్గం ద్వారా గర్భాలయంలో కోలువైన శ్రీ లక్ష్మి నరసింహుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిక కి స్వామి మూడో సారి విజయం అందించి ఆశీర్వదించాలని వేడుకున్నారు. పట్టణ, నియోజకవర్గం అభివృద్ధి కోరకు ప్రశాంత్ రెడ్డి కి స్వామి దయతో గెలిపించుకునే భాధ్యత యువత తీసుకుంటుందని అందుకోరకు మిగిలిన రోజులు యువత ఆధ్వర్యంలో శ్రమపడి ప్రచారం ముమ్మరం చేసి విజయం సాధిస్తామని యువకులు ధీమ వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బోదిరే నరసయ్య, సిహెచ్ గంగాధర్, యూత్ అధ్యక్షులు నీలం రవి, తిరుపతి, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మంథని ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- బిఆర్ఎస్,కాంగ్రెస్ మంథనికి చేసిన అభివృద్ధి ఏంటి
- విమర్శలు చేసుకునే వాళ్ళు మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా
- బీజేపీ పార్టీతోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి
- చిన్నఓదాల,సోమన్ పల్లి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా
- మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని, నవంబర్ 22, మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలోని మంథని,ముత్తారం మండలాలలోని గోపాల్ పూర్,చిన్న ఓదాల, మైదుపల్లి,పుట్టపాక,అక్కేపల్లి,కన్నాల, నాగారం,జిల్లెల్ల పల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. మంథని ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు.ఒకరిపై ఒకరు విమర్శలు,దాడులు చేసుకునే వాళ్ళు మంథని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని అభివృద్ధి ఎలక్షన్ లు వచ్చినప్పుడు బిఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులకు మంథని అభివృద్ధి గుర్తుకు వస్తుందని అన్నారు. బిఆరెస్, కాంగ్రెస్ నాయకులను మంథని ప్రజలు గమనిస్తున్నారని మంథని నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మళ్ళీ మోసపోవద్దని అన్నారు.బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే గ్రామ ప్రజల చిరకాలం కోరిక చిన్నఓదాల నుండి సోమన్ పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా సునీల్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.బీజేపీ పార్టీతోనే మంథని ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యే గా చంద్రుపట్ల సునీల్ రెడ్డి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపియాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల నాయకులు చొప్పరి సమ్మయ్య, చిన్నఓదాల బూత్ అధ్యక్షులు చిట్టవేని హరీష్,ఎలవేణి సమ్మయ్య, సీనియర్,కార్యకర్తలు,మహిళ నాయకురాలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులకు ప్రతి అంశం తెలిసి ఉండాలి



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 22 (మనం న్యూస్) : శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అమలవుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ రోజు పాటించవలసిన నిబంధనలను ఎన్నికల అధికారులు పూర్తిగా తెలుసుకొని ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. రమేష్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, శిక్షణలోమాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న ప్రతి అంశాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, పోలింగ్ రోజున భారత ఎన్నికల సంఘంనిబంధనల మేరకు విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సెక్టార్ అధికారుల పరిధిలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసే సౌకర్యాలపై పర్యవేక్షణ ఉంటుందని, పోలింగ్ కేంద్రాలలో లైట్లు, ఫ్యాన్లు, దివ్యాంగులు, వయోవృద్ధులు,గర్భిణుల కొరకు ర్యాంపుల ఏర్పాటు, త్రాగునీరు, మూత్రశాలలు ఇతర సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించాలని తెలిపారు.

పోలింగ్, కౌంటింగ్ రోజులలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించవలసిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల వినియోగంపై నమూనా యంత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బ్రెయిలీ స్టిక్కర్స్ సహాయంతో బ్యాలెట్లు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. పోలింగ్ రోజు సెక్టోరల్ అధికారుల నిర్వర్తిస్తున్న విధులు ముఖ్యమైనవని,ఉదయం 7 గంల నుండి సాయంత్రం 4 గంఛల వరకు పోలింగ్ సమయంలో ఏర్పడే సమస్యల పరిష్కరించడంలో సెక్టోరల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ నెల 23న ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయబడిన ఎలక్ట్రానిక్ఓటింగ్ యంత్రాలకు కమీషనింగ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో చేతి గడియారాలు, మొబైల్ ఫోన్ల లాంటిఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి ఒక్కరు సకాలంలో కమీషనింగ్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ.వి.ఎం.ల పనితీరులో ఎదురయ్యే వివిధ రకాల సమస్యల పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004- మంచిర్యాల నియోజక వర్గాలలో 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ రోజు వీటిలో సమస్య తలెత్తినట్లయితే వెంటనే తీసుకోవలసిన చర్యలు, పోలింగ్ రోజు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించే మాక్ పోలింగ్ ప్రక్రియపై వివరించారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వతేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంపన్న వర్గాల పార్టీలు



సూర్యాపేట, నవంబర్ 22, (మనం ప్రతినిధి): దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తు ప్రజలను దోచుకుంటున్నారని, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు యూపి మాజీ ముఖ్యమంత్రి మాయా వతి విమర్శించారు. బుధవారం ఆ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో ని ర్వహించిన బహుజన రాజ్యాధికార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడి బహుజనుల రాజ్యాధికారం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ నేతృత్వంలో ముందుకు పోతున్నామన్నారు. బడుగు బల హీన వర్గాలు రాజ్యాధికారం కోసమే పుట్టిన పార్టీ బిఎస్పీ అని తెలిపారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకు డు కాన్షీరామ్ ఆశయాలతో ముందుకెళుతున్నామని అన్నారు. స్వాతం త్ర్యం ఏర్పడిన నాటి నుండి ఏ రాష్ట్రంలోనైన అగ్రకులాల అధిప త్యం కొనసాగుతుందని, ముఖ్యంగా రాజకీయంగా బలహీనవర్గాలను అణగదొక్కడంలో కాంగ్రెస్, బిజె పి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తున్నాయని ప్రశ్నిస్తే బహుజను లపై భౌతిక దాడులకు సైతం దిగుతున్నారని, దీనికి నిదర్శనమే మొన్న జరిగిన వట్టె జానయ్యపై దాడిఘటన అద్దంపడుతుందని అన్నారు. దీం తో ఒక బిసి నాయకుడు ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రకుల పాలకు లు భౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, వీటన్నింటిని అధిగమించాలంటే బహుజనులు స్వయంపాలన చేయాలని, రాజకీయంగా ఎదుగుతేనే బలహీన వర్గాలు అభివృద్ధి చెందు తాయని గుర్తు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ తన ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామ చేసి బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం నడుంబిగించార ని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిఎస్పీ అధికారం దిశగా అడుగులు పడుతున్నాయని, ఆర్ ఎస్ ప్రవీణ్ కూమార్ రాష్ట్రంలో ఎంతో మంది బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చెందిన నాయకులను చైతన్యవంతులను చేసి పో టీలోకి దింపారని అన్నారు. సూర్యాపేట, నకిరేకల్ నియోజవకర్గాలలో బ హుజన సమాజ్ పార్టీ నుండి ఎమెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వట్టె జానయ్య యాదవ్, ప్రియదర్శినలను భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బద్ధం ఆశోక్‌రెడ్డి, గండూరి కృపాకర్, వట్టె రేణుక, అన్నెపర్తి రాజేష్, చాంద్‌పాషా, మీర్ అక్బర్, తదితరులు పాల్గోన్నారు.

### బిఎస్పీ మద్దతుగా టిడిపి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు బుధవారం తెలుగుదేశం పార్టీ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తమ మద్దతను తెలియజేశారు.

# బీజేపి అంటేనే జూటా పార్టీ



- మంత్రి హరీష్‌రావు

మిరుదొడ్డి, నవంబర్ 22, (మనం న్యూస్): జూటా పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపి పార్టీయే అని, దుబ్బాక నియోజకవర్గంలో అబద్ధాల కోరంటే రఘునందన్‌రావే అని మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు అక్బర్‌పేట భూంపల్లి, నార్సింగి మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీజేపికి రెండుమూడు సీట్లు కూడా రావని, తెలంగాణను కష్టాలపాలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. గత ఎన్నికల్లో బీజేపికి రాష్ట్రంలో ఒక్క సీటు మాత్రమే వచ్చిందని, ఒక్క సీటుతో ఒరగబెట్టేది ఏమీ లేదన్నారు. అన్ని సర్వేలు కేసీఆర్ వైపే ఉన్నాయని, మరోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఇచ్చిన వాగ్దానాలు వధువుకు పుస్తెమట్టెలు, పట్టుచీర, బీడి కార్మికులకు పెన్షన్, నిరుద్యోగ భృతి, రైతులకు రెండు ఎడ్లు, ఒక బండి, చేగుంట, మిరుదొడ్డి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, పరిశ్రమల ఏర్పాటు వంటి హామీలు ఏమయ్యాయో అడగాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. కేంద్రం నుండి తీసుకువచ్చి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్న దుబ్బాక అభ్యర్థి రఘునందన్‌రావుకు నిధులెందుకు తీసుకురాలేదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి నిధులు తెస్తే కొట్టడానికి కొబ్బరికాయలు, కట్ చేయడానికి కత్తెరలు పట్టుకొని తిరిగిన వ్యక్తి రఘునందన్‌రావు అని ఆరోపించారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలు మర్చిపోయి నేడు రఘునందన్‌రావు రైతుల భూములు పోతాయని కొత్త పుకార్లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఒక గుంట భూమిగానీ, ఊరుకానీ పోదని, రఘునందన్‌రావు చెప్పే జూటా మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసైన్డ్ భూములకు పట్టాలందిస్తామన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతా రామన్ తెలంగాణలో మీటర్లు పెట్టనందుకు రూ.25 వేల కోట్లు రాష్ట్రానికి ఇవ్వలేదని స్వయంగా చెప్పడం జరిగిందన్నారు. బీజేపిని గెలిపిస్తే బోర్ల వద్ద మీటర్లు పెడుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కరెంటు కష్టాలే అని, రెండు దొంగ పార్టీలే అని మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్‌మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రైతుల భూముల సాగు కోసం కూడవెల్లిని జీవనదిగా మార్చి రైతులకు నీళ్లందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలు మళ్లీ పడొద్దంటే సద్ది తిన్న రేవును తలవాలనే ఉద్దేశంతో కారు గుర్తుకు ఓటే యాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతు బంధు, రైతుబీమా,24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, పింఛన్‌లు అందించడం జరుగుతుందన్నారు. శివుడి నెత్తిమీద గంగమ్మ ఉన్నట్లు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవ డం జరిగిందన్నారు. రైతులకున్న భూమిలో ఒక్క ఎకరం ఎండిపోకుండా బంగారంలా పంటలు పండుతున్నాయంటే సీఎం తీసుకున్న నిర్ణయాలే అన్నారు. దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో సమీకృత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీడి కార్మికుల జీవనోపాధి కోల్పోయేలా బీజేపి 5 శాతం జిఎస్టీ, కాంగ్రెస్ పార్టీ బీడి కట్టపై పుర్రె గు ర్తు వేయడం జరిగిందన్నారు. కానీ కార్మికుల పక్షాన రాష్ట్రం బీడి కార్మికు లకు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ఇక్కడ రూపాయి పని చే యని రఘునందన్‌రావు ఢి ల్లీ నుండి నిధులు తీసుకురాక రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు తానే తెచ్చానని చప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు మేనిఫెస్టోతోపాటు రామక్క పాటను కూడా నకలు కొట్టడం జరిగిందన్నారు. నూకలు బుక్కుమన్న బీజేపికి ఓటుతో నూకలు లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అంటూ అనేవారని, నేడు పోదాం పద బిడ్డో సర్కారు దవాఖానాకు అని అన్నారు. వచ్చే నెలలో రైతురుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, జీడిపల్లి రవి, ఆత్మ కమిటీ చైర్మన్ బాస్కరా చారి, ఎంపిపి సాయిలు, జెడ్పిటిసి లక్ష్మి లింగం, మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ కైలాస్, సర్పంచ్ రాములు, స్వరూప బుచ్చయ్య, ఎంపిటిసిలు లక్ష్మి మల్లయ్యతోపాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం

కోదాడ, నవంబర్ 22, (మనం న్యూస్): తెలంగాణలో కరంటెట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కోదాడ ఎమ్మెల్యే బొల్ల మల్లయ్యయాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమెంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటెక్ బస్టాండ్ హైటెక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు పెన్షన్లు, షాదిముబారక్, కళ్యాణలక్ష్మి వంటి స్కీములను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రూ.1200 ల గ్యాస్ సిలిండర్‌ని రూ.400కే ప్రజలకు అందిస్తామన్నారు. రైతు బంధు పదివేల నుండి రూ. 16వేలకు పెంచినామన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి జనవరి మాసంలో కొత్త రేషన్ కార్డులను అమలు చేస్తామన్నారు. రేషన్ దుకాణాలలో ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని అందిస్తామన్నారు. రాష్ట్ర ఏర్పడంగానే కోదాడ నియెజకవర్గం అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయిస్తామన్నారు. రాష్ట్రం ఏర్పడాగానే శశిధర్‌రెడ్డికి రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్టీఆర్ చెయ్యలేని పనిని ఆయన శిశ్యుడుగా కేసీఆర్ చేస్తున్నారన్నారు. కోదాడ పట్టణ రహదారిలో సెంట్రల్ లైటింగ్ మొక్కలతో పట్టణం కళకళాడు తుందన్నారు. కోదాడలో బీఆర్ఎస్ ఓటే వేస్తే గవర్నమెంట్ పాలిటెక్నికల్, నర్సింగ్ కళాశాల ఐటెక్ బస్టాండ్ హైటెక్ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి చావుల రాజ్యం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మార్కెట్ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే బీఆర్ఎస్‌పై దాడులు

ముత్తారం,నవంబర్ 22,మనం న్యూస్ : మంథనిలో శ్రీధర్ బాబుకు ఓటమి భయం పట్టుకొని బీ ఆర్ ఎస్ నాయకులపై దాడి చేపిస్తున్నాడని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ పేర్కొన్నారు. బుధవారం ముత్తారంలో ఆయన స్థానిక బీ ఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మహా ముత్తారం మండలం మీనాజీపేటలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి రాజిరెడ్డి పై ముత్తారం మండలం ఓడేడు సర్పంచి, మాజీ నక్సలైట్ బక్కారావు కత్తులతో దాడులకు దిగడం పిరికిపంద చర్య అని ఆరోపించారు.సింగిల్ విండో చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ అడివిలో నక్షలైటుగా ఉన్నప్పుడు భయపడ్డారు కావచ్చు కానీ ఇప్పుడు నీకు ఎవరు భయపడరు బక్కన్న.. జాగ్రత్త అని హెచ్చ రించారు. శ్రీధర్ బాబుకు ఎన్నికల సమయంలో గుండాలను, మాజీలను దింపడం ఆనవాయితని విమర్శించారు. ఆ తర్వాత మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచుల మండల కన్వీనర్ చెల్కల అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పై జరిగిన దాడులను ఖండించారు.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మౌనం పై భగ్గుమన్న నాయకులు బీఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ విరుచుకుపడ్డ నాయకులు ఈ విషయంపై ఓడేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డిని మాట్లాడాలని కోరగా ఆయన మౌనంగా ఉండటంపై ఆ నాయకులు మమ్మల్ని ఎందుకు మాట్లాడమన్నారని పార్టీ అధ్యక్షులైన మీరెందుకు మాట్లాడారని భగ్గుమన్నారు. దాడికి పాల్పడిన మాజీ నక్సలైట్ మా గ్రామం నేను ఎలా మాట్లాడాలని ఉండమంటే ఉంటా వెళ్ళమంటే వెళ్తానని అనడంతో మాకైతే దగ్గర కాదా ఆ బక్కన్న అని పార్టీ మండల అధ్యక్షున్ని అడగడం చర్చనీయమైంది.ఓ నాయకుడేమో తప్పించుకొని రాలేదని చర్చ పెట్టారు. ఎట్టకేలకు పార్టీ అధిష్ఠానం మేరకు కొందరు మాట్లా డారు, మరికొందరు మాట్లాడకపోవడంపై ఆ పార్టీ నాయకులు భగ్గుమన్న విభేదాలు చర్చా వేదికకు దారితీసాయి.ఈ కార్యక్ర మంలో మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు నూనె కుమార్, మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు అల్లం తిరుపతి, నాయ కులు చల్ల సమ్మయ్య,ఇల్లందుల అశోక్, శేరు స్వామి, గాదం శ్రీనివాస్,పప్పు చంద్రమౌళి, రామగల మధుకర్,ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టి.. కాంగ్రెస్ ప్రజారాజ్యాన్ని నిలబెట్టండి

కొత్తపల్లి, నవంబర్ 22 (మనం న్యూస్): బిఆర్ఎస్, బిజెపిల ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టి.. కాంగ్రెస్ పార్టీ ప్రజారాజ్యాన్ని నిలబెట్టేలా రాబోయే ఎన్నికల్లో ప్రజలు తీర్పు నివ్వాలని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నోటుకు ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్ అధోగతే అని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, బిఆర్ఎస్, బిజెపిల మోసపూరిత పాలన పట్ల పూర్తి వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని, తన గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముగ్ధుంపూర్, మందులపల్లి, ఇరుకుల్ల గ్రామాల్లో శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు, మహిళలు ఆయనకు మంగళహారతులు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ బిఆర్ ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఓటుకు 10వేలు, సెల్ ఫోన్‌లు, ప్రతి మహిళ కు పావులెత్తు బంగారం, వెండి ఆభరణాలు పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి, అక్రమాలతో సంపాదించిన సొమ్మును ఎన్నికల్లో ఖర్చుచేసి మరొక సారి గెలవాలన్న కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. బిజెపి నాయకులది ఇదే పరిస్థితి ఉందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి విజయం సాధించాలన్న బిఆర్ఎస్, బిజెపిల అభ్యర్థులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఘన విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ సాయిని తిరుపతి, సీనియర్ నాయకులు మైలారం నాగరాజు, మైలారం శ్రీనివాస్,వంగల నిరంజన్, తగరు ఎల్లారెడ్డి, కొమ్మిడి రాఘవ రెడ్డి, కాలువ మల్లయ్య, గంగయ్య, సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగే టీమిండియా కొంపముంచింది

వన్డే ప్రపంచకప్ ముగిసి మూడు రోజులు గడుస్తున్నా.. టీమిండియా ఫైనల్ ఓటమిపై విశ్లేషణలు ఆగడం లేదు. టీమిండియాదే అని భావించిన ప్రపంచకప్పు ఆస్ట్రేలియా ఎగరేసుకు పోవడంతో భారత అభిమానులంతా దు:ఖంలో మునిగిపోయారు. వరుసగా పది విజయాలతో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన టీమిండియా.. తుదిపోరులో ఓడటంపై మాజీ ఆటగాళ్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ చానెల్తో మాట్లాడిన టీమిండియా మాజీ ఓపెనర్, బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాతో ఫైనల్లో టీమిండియా ఓటమికి కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగే కారణమని గంభీర్ అభిప్రాయపడ్డాడు. కనీసం బౌండరీలు కొట్టేందుకు కూడా ప్రయత్నించకపోవడం దారుణమని విమర్శించాడు. రిస్క్ తీసుకొని షాట్లు ఆడితేనే టీమిండియాకు భారీ స్కోర్ లభించేదని తెలిపాడు. 'ప్రపంచకప్ ఫైనల్లో గెలవాలంటే ధైర్యంగా ఆడాలి. భాగస్వామ్యాలు నెలకొల్పాలన్న భారత ఆటగాళ్ల ప్రయత్నాన్ని అర్థం చేసుకోగలను. కానీ 11 నుంచి 40 ఓవర్ల వరకూ బౌండరీలు కొట్టకుండా ఆడటం సరి కాదు. ఎవరో ఒకరు రిస్క్ చేయాల్సింది. తొలి ఆరు ఏడుగురు బ్యాటర్లు రిస్క్ చేసి దూకుడుగా ఆడి ఉంటే బాగుండేది. అప్పుడు150 పరుగులకు ఆలౌటైనా నాకు నచ్చేది. కానీ ప్రపంచకప్ ఫైనల్ వంటి బిగ్ మ్యాచ్లో భారత్ నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యం ఏ మాత్రం సరిపోదు. రిస్క్ చేసి షాట్లు ఆడి ఉంటే కొడితే 300 ప్లస్ రన్స్ చేసేవాళ్లు. లేదంటే 150 పరుగులకు ఆలౌట్ అయ్యేవాళ్లు. భారత జట్టులో లోపించింది ఇదే. అందుకే ఐసీసీ టోర్నమెంట్లను గెలవలేక పోతున్నాం. తాను ఔటైనా.. మిగతా వాళ్లు దూకుడుగా ఆడాలని మ్యాచ్కు ముందు రోహిత్ జట్టు ఆటగాళ్లకు చెప్పి ఉండాల్సింది. ముఖ్యంగా కేఎల్ రాహుల్ జిడ్డు బ్యాటింగ్ టీమిండియాకు తీవ్రని నష్టం చేసింది. కోహ్లీ నిదానంగా ఆడుతున్నప్పుడు రాహుల్ దూకుడుగా ఆడాల్సింది. కానీ రాహుల్ కూడా జిడ్డు బ్యాటింగ్తో విసిగించడంతో ప్రత్యర్థి బౌలర్లకు మరింత బలం చెకూరింది. అదే జోరులో చెలరేగిన బౌలర్లు భారత్ పతనాన్ని శాసించారు. ధాటిగా ఆడుంటే బౌలర్లు ఒత్తిడికి గురై తప్పిదాలు చేసేవారు. ధైర్యం చేసి భారీ షాట్లు ఆడిఉంటే 310 స్కోర్ చేసుండేవాళ్లం. ప్రపంచ కప్ ఛాంపియన్లుగా నిలిచేవాళ్లం. 240 పరుగుల లక్ష్యం సరిపోతుందిలే అని అనుకోవడానికి ఇదేమీ 1990 కాదు కదా'గౌతమ్ గంభీర్ ప్రశ్నించాడు. ఫైనల్కు ముందు భారీ స్కోర్లు నమోదు చేసిన భారత్ కీలక పోరులో మాత్రం 240 పరుగులకే ఆలౌటైంది. మొదటి పది ఓవర్లలో 80 పరుగులు చేసిన భారత్. మిగతా 40 ఓవర్లలో కేవలం 160 పరుగులు చేయగలిగింది. అందులో కేవలం నాలుగు ఫోర్లు మాత్రమే ఉన్నాయి.



# టీమిండియా హెడ్ కోచ్ రేసులో వీరేంద్ర సెహ్వాగ్

- ఆ ఇద్దరితో పోటీ!



వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్తో టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ రెండేళ్ల పదవికాలం పూర్తయింది. దాంతో భారత జట్టు నయా కోచ్ ఎవరనే అంశం చర్చనీయాంశమైంది. రవి శాస్త్రి తరహాలో రాహుల్ ద్రవిడ్ పదవి కాలాన్ని పొడిగిస్తారా? లేక కొత్త కోచ్ను నియమిస్తారా? అనేది చూడాలి. ద్రవిడ్ మాత్రం టీమిండియా హెడ్ కోచ్గా కొనసాగడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రపంచకప్ ఫైనల్ అనంతరం మీడియా సమావేశంలో తెలిపాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్కు నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక కోచ్గా వ్యవహరించనున్నాడు. ద్రవిడ్ తప్పుకున్నా.. తప్పించినా.. టీమిండియా హెడ్ కోచ్ రేసులో లక్ష్మణ్ ముందు వరుసలో ఉండనున్నాడు. అతనితో పాటు టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే కూడా టీమిండియా హెడ్ కోచ్ పదవి స్వీకరించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

### 1.వీవీఎస్ లక్ష్మణ్..

టీమిండియా హెడ్ కోచ్ పదవి చేపెట్టేందుకు లక్ష్మణ్ ముందు వరుసలో ఉన్నాడు. ప్రస్తుతం ఎన్సీఏ డైరెక్టర్గా కొనసాగుతుండటం అతనికి అడ్వాంటేజ్. రాహుల్ ద్రవిడ్ సైతం ఎన్సీఏ డైరెక్టర్గా సేవలు అందించే టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించాడు. ఎన్సీఏ డైరెక్టర్గా పని చేయడం వల్ల యువ ఆటగాళ్లతో పాటు జట్టులో ఉన్న ఆటగాళ్ల ఫిట్నెస్, ఫ్పా కూడా అవగాహన ఉంటుంది. ఇక వీవీఎస్ లక్ష్మణ్కు కోచ్గా చాలా అనుభవం ఉంది. 2013లో అతను కోచింగ్ కెరీర్ ప్రారంభించాడు. సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు మెంటార్గా తన కోచింగ్ మొదలు పెట్టాడు. 2021 వరకు మెంటార్గా సన్రైజర్స్కు సేవలు అందించిన లక్ష్మణ్ 2021లో బీసీసీఐ సూచనలతో ఎన్సీఏ డైరెక్టర్ పదవిని స్వీకరించాడు.

### 2. వీరేంద్ర సెహ్వాగ్..

ఇటీవలే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చోటు దక్కించుకున్న వీరేంద్ర సెహ్వాగ్ కూడా టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలను స్వీకరించేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ప్రస్తుతం అతను ఏ ఐపీఎల్ ఫ్రాంచైజీతో ఒప్పందం చేసుకోలేదు. హెడ్కోచ్గా నియమిస్తే సౌతాఫ్రికా సిరీస్తోనే బాధ్యతలు స్వీకరిస్తాడు. రిటైర్మెంట్ ప్రకటించిన రెండేళ్ల నుంచే హెడ్ కోచ్గా పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు.

### 3. అనిల్ కుంబ్లే..

అనిల్ కుంబ్లేకు టీమిండియా హెడ్ కోచ్గా పనిచేసిన అనుభవం ఉంది. అతని పర్యవేక్షణలోనే టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఓడింది. కానీ ఆటగాళ్ల పట్ల కఠినంగా ఉంటున్నాడని, అతని పర్యవేక్షణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనే ఫిర్యాదులు రావడంతో కుంబ్లేను తప్పించారు.

# లక్నోకు దిమ్మతిరిగే షాకిచ్చిన గంభీర్..

- ఆ ఫ్రాంచైజీ వదిలేసి మళ్లీ పాత టీంలోకి!

ఐపీఎల్లో ట్రోఫీ నెగ్గిన అతి కొద్ది మంది కెప్టెన్లలో టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ ఒకడు. గతేడాది ఐపీఎల్లో లక్నో సూపర్ జెయింట్స్కు గ్లోబల్ మెంటా ర్గా గంభీర్ వ్యవహరించాడు. అయితే వచ్చే ఐపీఎల్ ముందు అతను కీలక నిర్ణయం తీసుకున్నాడు. వచ్చే సీజన్ నుంచి తను మళ్లీ కేకేఆర్తో కలవనున్నట్లు ప్రకటించాడు. ఈ విషయాన్ని కోల్కతా నైట్ రైడర్స్ యాజమాన్యం కూడా ప్రకటించింది. లక్నో సూపర్ జెయింట్స్ నుంచి తను బయటకు వచ్చేసినట్లు గంభీర్ ప్రకటించిన నిమిషాల వ్యవధిలోనే కేకేఆర్ ఈ ట్వీట్ చేసింది. గంభీర్ మళ్లీ కేకేఆర్ ఫ్రాంచైజీతో కలుస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొంది. అలాగే ఫ్రాంచైజీ యజమాని షారుఖ్ ఖాన్ కూడా ఈ వార్త పై సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొంది. తాజాగా గౌతం గంభీర్ కూడా ఈ వార్తపై స్పందించాడు. కేకేఆర్ మెంటా ర్గా రీఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించాడు. 'నేను తిరిగొచ్చాయి. ఆకలిగా ఉన్నాను. నేను 23. ఆమీ కేకేఆర్' అని ట్వీట్ చేశాడీ లెజెండ్. గత రెండు సీజన్లలో లక్నో సూపర్ జెయిం ట్స్ మెంటార్గా గంభీర్ వ్యవహరించాడు. 2022 మెగా వేలంలో ఆ జట్టు కూర్పును నిర్ణయించడంలో కూడా అత ను కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక కేకేఆర్తో గంభీర్ అనుబంధం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అతను 2011 నుంచి 2017 వరకు కేకేఆర్ తరపున ఐపీఎల్ ఆడాడు. వీటిలో కూడా 2012, 2014 రెండు సీజన్లలో గంభీర్ సారథ్యంలోని ఈ టీం ట్రోఫీ కూడా అందుకుంది. తద్వారా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తర్వా త అత్యధిక సార్లు ట్రోఫీ నెగ్గిన ఫ్రాంచైజీగా కేకేఆర్ నిలి చింది. మళ్లీ కేకేఆర్ను అప్పటి స్థాయికి తీసుకెళ్లడం కోసం హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్తో కలిసి గంభీర్ పని చేయనున్నాడు.

# శుభ్‌మన్ గిల్‌తో ప్రేమాయణం..

- నెటిజన్లకు సారా టెండూల్కర్ స్పెషల్ రిక్వెస్ట్!



సోషల్ మీడియా వేదికగా తన పేరిట జరుగుతున్న అసత్య ప్రచారాన్ని క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ ఖండించింది. తన పేరిట ఉన్న నకిలీ ఖాతాల్లో డీప్ ఫేక్ ఫొటోలను షేర్ చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. సదరు ఖతాలపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సారా టెండూల్కర్ ఇన్‌స్టా గ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్టు షేర్ చేసింది. టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్మన్ గిల్‌తో సారా టెండూల్కర్ పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు గత రెండేళ్లుగా ప్రచారం జరుగుతుంది. టీమిండియా మ్యాచ్లకు హాజరైనప్పుడల్లా శుభ్మన్ గిల్ బ్యాటింగ్ చేసే సమ యంలో టీవీ కెమెరాలు పదే పదే సారా టెండూల్కర్ను చూపించ డంతో పాటు ఈ ఇద్దరూ ప్రైవేట్ కార్యక్రమాల్లో కలుసుకోవడం ఈ ప్రచారానికి బలాన్ని చేకూర్చింది. వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా టీమిండియా ఆడిన కీలక మ్యాచ్లకు సారా టెండూ ల్కర్ హాజరవ్వడంతో ఈ ఇద్దరి లవ్ గాసిప్స్ హల్చల్ చేశాయి. శుభ్మన్ గిల్తో సారా టెండూల్కర్ ఉన్న డీప్ ఫేక్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. సారా టెండూల్కర్ పేరిట ఎక్స్ వేదికగా బ్లూటిక్ మార్క్‌తో ఉన్న ఓ అకౌంట్లోనే శుభ్మన్ గిల్ ఫొటోలను షేర్ చేయడం.. అతన్ని లవ్ చేస్తున్నట్లు ప్రకటించడం వంటి పోస్టు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. దాంతో ఈ ఫేక్ ప్రచారంపై స్పందించిన సారా టెండూల్కర్.. ఎక్స్ వేదికగా తనకు అకౌంటే లేదని, అవన్నీ నకిలీ ఖాతాలు అని స్పష్టం చేసింది. సదరు ఖాతాలపై చర్యలు తీసుకోవాలని ఎక్స్ ఫ్లాట్ఫామ్ను కోరింది. వీలైనంత త్వరగా తన పేరిట ఉన్న నకిలీ ఖాతాలను గుర్తించి తొలిగించాలని డిమాండ్ చేసింది. 'మన సంతోషాలు, బాధలతో పాటు దిన చర్యలను పంచుకునేందుకు సోషల్ మీడియా అద్భుతమైన వేదిక. అలాంటి ఈ వేదికను అవాస్తవాలతో నింపేస్తూ టెక్నాలజీని దుర్వినియోగం చేయడం విస్తుగొలుపు తోంది. నాకు సంబంధించిన డీప్ ఫేక్ ఫొటోలను నేను చూశాను. ఎక్స్(ట్విటర్) వేదికగా నా పేరిట ఉన్న కొన్ని ఖాతాలు జనాలను తప్పుదారి పట్టిస్తున్నాయి. వాస్తవానికి ఎక్స్ వేదికగా నాకు అకౌంట్ లేదు. నా పేరిట ఉన్న నకిలీ ఖాతాలను ఎక్స్ గుర్తించి తొలగి స్తుందని ఆశిస్తున్నాను. వినోదం కోసం నిజాన్ని పణంగా పెట్ట కూడదు. వాస్తవాలను పంచుకోవడానికే సోషల్ మీడియాను ఉపయోగిద్దాం. ఆ తరహా కమ్యూనికేషన్ను మాత్రమే ప్రోత్సహిద్దాం.'అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేసింది. ఈ పోస్టులో ఎక్కడా కూడా శుభ్మన్ గిల్ పేరును ప్రస్తావించలేదు. అతనితో లవ్ ఎఫైర్ ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించలేదు. నకిలీ ఖాతాలను మాత్రమే తొలగించాలని రిక్వెస్ట్ చేసింది.

మనం సినిమా manamcinema

## రూ.30 కోట్ల ఇల్లు కబ్జా.. నటి స్వాతి దీక్షిత్‌పై కేసు

నటి, బిగ్ బాస్ ఫేమ్ స్వాతి దీక్షిత్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. జూబ్లీహిల్స్‌లో రూ.30 కోట్ల ఇంటి కబ్జా కోసం ప్రయత్నిస్తున్న నిందితుల్లో స్వాతి కూడా ఉన్నట్లు పోలీసులు తేల్చారు. అసలు విషయం ఏంటంటే.. అమెరికాకు చెందిన ఒక మహిళకు చెందిన ఇల్లు.. లీజు కేసు కోర్టులో నడుస్తోంది. ఆ కేసు విషయంగా స్వాతికి, ఆమెకు ఏడాదిగా వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే ఇంట్లో ఎవరులేని సమయంలో కొంతమంది దుండగులతో పాటు స్వాతి దీక్షిత్, చింతల ప్రశాంత్ అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి, వాచ్‌మెన్‌పై దుర్భాషలాడి.. వెంటనే ఇల్లు ఖాళీ చేయమని, లేకపోతే చంపేస్తామని బెదిరించినట్లు సమాచారం. వెంటనే.. వాచ్ మెన్.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడంతో ఈ విషయం బయట పడింది. ఈ ఘటనపై ఐపీసీ 147, 148, 447, 427, 504, 506 ట్ఛీ రీజ్టీజి.147 కిం కేసు నమోదు చేశారు. ఇక స్వాతితో పాటు మరో 20 మందిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇక స్వాతి దీక్షిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏం పిల్లో ఏం పిల్లడో చిత్రంలో హీరోయిన్ స్నేహితురాలిగా నటించి మెప్పించింది. ఆ తరువాత 2012లో బెంగాలీలో తోర్ నామ్ సినిమాలో తొలిసారి హీరోయిన్ గా నటించింది. ఇక తెలుగులో దెయ్యం, జంప్ జిలాని, గమ్మత్తు లాంటి సినిమాలో కనిపించింది. బిగ్ బాస్ సీజన్ 4 లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌస్ నుంచి బయటికి వచ్చాకా .. ఈ భామ ఎక్కడా కనిపించింది లేదు.



# ఎన్టీఆర్ కేరీర్‌లో అరుదైన రికార్డ్ సినిమాలు



ఎన్టీఆర్.. ఈ పేరుకు తెలుగు చిత్ర పరిశ్రమలో పెద్దగా పరిచయం అక్కర్లేదు .. త్రిపుల్ ఆర్ సినిమాతో వరల్ స్టార్ అయ్యాడు.. నందమూరి వారసుడుగా తారక్ అభిమానుల గుండెల్లో నిలిచాడు. నందమూరి వారసుడుగా సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చిన కూడా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను ఏర్పరచుకున్నాడు.. అందుకే చాలా మందికి నందమూరి అభిమానులకు ఎన్టీఆర్ అంటే ఎనలేని అభిమానం.. అలా చాలా మంది సినిమాలతో పాటుగా రాజకీయ జీవితాన్ని కూడా చూడాలని కోరుతున్నారు .. కానీ ఎన్టీఆర్ మాత్రం అందుకు మౌనంగానే ఉన్నారు.. ఆయన కేరీర్ లో బ్లాక్ బాస్టర్ హిట్ అయిన సినిమాలు ఏంటో ఓ లుక్ వేద్దాం పదండీ.. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన స్టూడెంట్ నెంబర్ 1 సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ హీరో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.. అంతేకాదండోయ్.. బ్లాక్ బాస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.. అలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బ్లాక్ బాస్టర్ సినిమాలు ఎన్టీఆర్ లైఫ్‌లో కనిపిస్తాయి.. అయితే ఎన్ని సినిమాలు చేసినా అందులో కొన్ని సినిమాలు మాత్రం ఆ హీరోలకు పేరు తీసుకురావడంతో పాటుగా వారి పేరును చరిత్రలో నిలిచేలా చేస్తాయి. అందుకే ఎన్టీఆర్ సినిమాలకు ప్రత్యేకత ఎక్కువే.. అలా ఎన్టీఆర్ సినిమాలలో ముఖ్యమైన సినిమాలు కూడా కొన్ని ఉన్నాయని ఆయన అభిమానులు అంటున్నారు.. అ వెంటే స్టూడెంట్ నెంబర్ వన్, సింహాద్రి, ఆది, అశోక్, యమదొంగ, జై లవకుశ, జనతా గ్యారేజ్, త్రిపుల్ ఆర్ ఈ సినిమాలు ఎన్టీఆర్ సినీ చరిత్రలో చెప్పుకోదగిన సినిమాలు.. ఎన్టీఆర్ నటించిన త్రిపుల్ ఆర్ సినిమాకు ఆస్కార్ గెలుచుకోవడంతో గ్లోబల్ స్టార్ అయ్యాడు.. హాలివుడ్, బాలీవుడ్‌లో కూడా సినిమా అవకాశాలు రావడం విశేషం.. స్వతహాగా కూడా ఎన్టీఆర్ అంటే అందరికీ ఇష్టమే.. తన మంచి మనసు పదిమందికి సాయం చేయాలనే ఆలోచనలతో, చేసే పనులతో చాలామంది అభిమానుల మనసును చూరగొన్నాడు.. అందుకే ఆయన అంటే సినీ ప్రేక్షకులతో పాటుగా నందమూరి అభిమానులకు కు కూడా చాలా ఇష్టం.. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర సినిమా చేస్తున్నారు.. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు రాబోతుంది.



# సోషల్ మీడియాలో నయనతార యాక్టివ్

నిన్నటిదాకా దూరం దూరం అంటున్న నయనతార, ఇప్పుడు ఆ దూరాన్నే దూరం పెట్టేశారు. సోషల్ మీడియాలో సూపర్ యాక్టివ్ అయ్యారు. జస్ట్ తన విషయంలోనే కాదు, పిల్లల విషయంలోనూ జోరు పెంచుతున్నారు నయన్. ఆమెలో వచ్చిన మార్పు చూసి వారెవా అంటున్నారు జనాలు. ఫెలో హీరోయిన్లు దాస్తున్న ఓ విషయంలో నయన్ మాత్రం యమా ఫ్లెక్సిబుల్‌గా ఉంటున్నారు. ఇంతకీ ఏ విషయం అంటారా? కిడ్స్ టాపిక్ అండీ! గతంలో తన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడానికి ఒకటికి పది సార్లు ఆలోచించిన నయన్, ఇప్పుడు ఆల్ ఐడీస్నీ వెరిఫై చేయించుకుని ట్రెండ్లో ఉంటున్నారు. రీసెంట్‌గా ఆమె బర్త్ డేకి హోరెత్తింది సోషల్ మీడియా. పిల్లలిద్దరితో నయన్ తరచుగా పోస్ట్ చేస్తున్న పిక్స్ గురించి కూడా డిస్కషన్ జరుగుతోంది. నయనతార పిల్లల పిక్స్ తో ఇప్పుడు పబ్లిక్‌కి దగ్గర కావడానికి ట్రై చేస్తుంటే, నియర్ ఫ్యూచర్లోనూ పాప ఫేస్‌ని రివీల్ చేసేలా లేరు ఆలియా. పిల్లల ఫొటోలను షేర్ చేసే టాపిక్ మీద రీసెంట్గా కాస్త సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారు ఆలియా. తన కూతురిని ఇన్‌స్టా పీస్ చేయడం ఇష్టం లేదని స్ట్రాంగ్గా చెప్పేశారు. నార్త్‌లో ఆలియా, సౌత్లో నయనతార ఇద్దరూ ఒకే స్టేచర్లో ఉన్న నాయికలు. అలాంటిది పిల్లల విషయంలో ఒకరు అలా, ఇంకొకరు ఇలా స్పందిస్తుండటంతో, ఎవరి అభిప్రాయాలు వాళ్లవంటున్నారు క్రిటిక్స్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.